వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సెట్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 76 విశాఖపట్నం, 28 డిశెంబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ముత్తంశెట్టి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. మంగళవారం ఉదయం భీమిలి లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర సమాచార, ప్రచార కార్యక్రమంల్లో భాగంగా, కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విశాఖటప్నం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర పభుత్వం కేంద్రపథకాల అమలులో ముందంజలో ఉందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై సమగ్ర సమాచారాన్ని ప్రజలకు అందజేసి వారికి అవగాహన కల్పించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ విభాగాల ప్రదర్శనలను శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పరిశీలించారు.

కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, సహాయ సంచాలకుడు షఫి మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 75 వ స్వతంత్ర సందర్భంగా నిర్వహిస్తున్న అజాదికా అమ్రుత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనలు స్వతంత్ర సమరం, కరోనా వ్యాక్సినేషన్, కోవిడ్ అవగాహన, స్వచ్ఛ్ భారత్, బేటి బచావో బేటి బడావో, ఆత్మనిర్భర్ భారత్, ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ లాంటి కేంద్రప్రభుత్వ కార్యక్రమాలపై ఫోటో ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పింస్తున్నామన్నారు .

ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులు అందచేసారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి జోనల్ కమిషనర్, ఎస్ వెంకటరమణ, సిడిపివో శ్రీదేవి, వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

(మిగతా 2లో)

## రైతుల ఖాతాలలో నగదు జమ



అమరావతి: ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకూడదన్నదే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తమది రైతులు, పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వమన్నారు. అర్హులైనప్పటికీ ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరో అవకాశం కల్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 2,79,065 మందికి రూ.590.91 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఖాతాల్లో జమ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికి అవకాశం ఇచ్చాం. పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నిధులు జమ చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఈ మాదిరిగా సంక్షేమ పథకాలు ఇవ్వడం దేశ చరిత్రలోనే లేదని సీఎం అన్నారు.

"లంచాలు, వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. మూడున్నరేళ్లలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.1.85 లక్షల కోట్లు జమ చేశాం. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మొత్తం రూ.3.30 లక్షల కోట్లు అందించాం. సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్ల పాత్ర చాలా కీలకం. గత ప్రభుత్వంలో ఏ పార్టీ అని అడిగి పథకాలు ఇచ్చేవారు. లంచాలు లేకుండా గత ప్రభుత్వం ఏ పథకం ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు వసూళ్లకు పాల్పడ్డాయి" అని సీఎం జగన్ అన్నారు.

**వంద శాతం సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం**

సాధ్యమైనంత వరకు పథకాలను ఎలా ఎగ్గొట్టాలనే గత పాలకుల ఆలోచనలకు పూర్తి భిన్నంగా అర్హులందరికీ వంద శాతం సంతృప్త స్థాయిలో సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన కొనసాగుతోంది.

ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు (మిగతా 2లో)

## లాక్ డౌన్ వదంతులు నమ్మవద్దు



ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి పంజా విసురుతుందేమో అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. చైనాలో విజృంభిస్తున్న కరోనా, సరిహద్దు దేశాలలో కూడా విజృంభించే అవకాశం ఉందన్న అనుమానాలతో ఇప్పటికే అనేక దేశాల్లో అప్రమత్తమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారతదేశంలో కూడా కరోనా మహమ్మారి పై ఆందోళన కొనసాగుతోంది.

దేశంలో కరోనా ఆందోళన .. ఏడు రోజుల పాటు లాక్ డౌన్? కరోనా కొత్త వేరియంట్ ఓమిక్రాన్ బిఎఫ్ 7 కారణంగా కొనసాగుతున్న ఆందోళన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా జాగ్రత్తలు వహించాలని సూచనలు చేసింది. ఇక ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మాస్కులు ధరించాలని, కరోనా నిబంధనలను పాటించాలని ప్రజలకు సూచనలు చేసింది. ఇక ఇదే సమయంలో కరోనా మహమ్మారి నియంత్రణ కోసం భారతదేశంలో ఏడు రోజుల పాటు లాక్ డౌన్ అమలు చేయబడుతుంది అని పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించాయి.

యూట్యూబ్ చానల్స్ లో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున లాక్ డౌన్ ప్రచారం అనేక యూట్యూబ్ ఛానల్స్ దేశంలో ఏడు రోజుల పాటు కరోనా నేపథ్యంలో లాక్ డౌన్ విధించబడుతుందని ప్రచారం చేశాయి. అంతే కాదు ప్రధాని నరేంద్ర మోడీ ఈ నేపథ్యంలో అత్యవసర సమావేశాన్ని కూడా నిర్వహిస్తున్నట్టు సదరు యూట్యూబ్ చానల్స్ వెల్లడించాయి. కోవిడ్-19 నాల్గవ తరంగాల భయాందోళనల మధ్య, భారత ప్రభుత్వం 7 రోజుల పాటు లాక్‌డౌన్ విధించాలని నిర్ణయించిందని పేర్కొంటూ వైరల్ సందేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డిసెంబర్ 24 నుండి భారతదేశంలో లాక్‌డౌన్ విధించబడుతుందని మరియు ఆంక్షలు ఒక వారం పాటు అమలులో ఉంటాయని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.

జనాల్లో కరోనా కర్ఫ్యూ పై చర్చ అంతేకాకుండా, అత్యవసర సమావేశంలో ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొంది. అంతేకాదు విమానాలను కూడా రద్దు చేస్తున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో ప్రజలలో మరింత భయాందోళన నెలకొంది. పెద్ద ఎత్తున మళ్ళీ కర్ఫ్యూ విధిస్తారని జనాల్లో చర్చ మొదలైంది. అయితే ఈ వార్తల పై క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, లాక్ డౌన్ వార్తలలో ఎటువంటి నిజం లేదని వెల్లడించింది. ఇలాంటి వదంతులను నమ్మవద్దని పేర్కొంది.

లాక్ డౌన్ వార్తలపై (మిగతా 2లో)

## పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖకు జాతీయ అవార్డు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రజాసంబంధాల సంఘం (పి.అర్.ఎస్.ఐ) విశాఖ శాఖ ఉత్తమ కార్యక్రమాల నిర్వహణకు గాను జాతీయ స్థాయి అవార్డు లభించింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో జరుగుతున్న 44 వ జాతీయ పి.ఆర్.ఎస్.ఐ. తేది.27.12.2022, మంగళవారం నాడు జరిగిన ముగింపు సమావేశం లో ఈ అవార్డును పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ ఛైర్మన్ డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి కి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ పటేల్ పి ఆర్ ఎస్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్. అజిత్ పాథక్ చేతులమీదుగా ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు రావు ఉదయ ప్రతాప్ సింగ్ ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు..

పి ఆర్ ఎస్ ఐ దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షుడు యు.ఎస్.శర్మ, శెక్రటరీ జనరల్ వై. బాబ్జీ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

ఈ జాతీయ సమ్మేళనంలో విశాఖపట్నం (మిగతా 2లో)

## జాతీయ స్థాయిలో రాణిస్తున్న నగర విద్యార్థులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ స్థాయిలో నగరానికి చెందిన చిన్నారులు రాణిస్తున్నారు. రేసవాని పాలెంలోని శ్రీ శారద విద్యనిలయంకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో మూడు పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వెల్లడించారు. నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుంటూ శ్రీ శారద విద్య నిలయం విద్యార్థులు మూడు జాతీయ స్థాయి సాంకేతిక పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి), హైదరాబాద్ నిర్వహిస్తున్న అటల్ కేటలిస్ట్ ప్రోగ్రాంకు 4 బృందాలుగా 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అటల్ టింకర్‌ప్యూనర్ 2022లో భాగంగా దీనిని నిర్వహిస్తున్నారు. డెల్ టెక్నాలజీస్ సంసస్థ బెంగళూరులో నిర్వహిస్తున్న అటల్ మారథాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న షిప్రూనర్స్ కార్యక్రమానికి ముగ్గురు సభ్యులు కలిగిన బాలిక బృందం ఎంపికయ్యారన్నారు. అత్యుత్తమ 30 టీంలలో ఒకటిగా విద్యార్థుల బృందం నిలచిందన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న హ్యాకతాన్ హాక్‌క్లబ్‌లో 13 మంది విద్యార్థులు భాగస్వాములు అవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 175 మంది విద్యార్థులు పాల్గొని 42 గంటల నిర్విరామ హ్యాకథాన్ డిసెంబర్ 30 నుంచి జనవరి 1వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగుతుంది. ఈ హ్యాకథాన్‌కు ఎలాన్ మస్క్ ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు.

గతంలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఆ హబ్ నిర్వహించిన హ్యాకథాన్‌లో ఈ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలచారన్నారు. ఏయూలో గతంలో నిర్వహించిన ఐఐసి రీజనల్ మీట్‌లో 20 మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసి)కి 4 స్టార్ ర్యాంకింగ్, దేశంలోనే మెదటి మూడు స్థానాలలో ఒకటిగా రావడం జరిగిందన్నారు. యువతను పారిశ్రామిక వేత్తలుగా, ఆవిష్కర్తలుగా నిలపడానికి ఐఐసి పనిచేస్తోందన్నారు. వీరికి (మిగతా 2లో)

## హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పది: రాష్ట్రపతి ముర్ము



విలువలతో కూడిన విద్యా వ్యవస్థకు, సాంస్కృతిక విలువల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విద్యార్థులకు సూచించారు. శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్ కు వచ్చిన రాష్ట్రపతి మంగళవారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులతో ముచ్చ టించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. విద్య అనేది దేశ నిర్మాణానికి పునాది అని, ప్రతి వ్యక్తి పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడానికి ఇది కీలకం అని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మహిళలు చదువులో రాణించాలన్నారు. ఒక మహిళ విద్యనభ్యసిస్తే మొత్తం కుటుంబాన్ని విద్యావంతులను చేస్తారన్న మహాత్మా గాంధీ మాటలను రాష్ట్రపతి గుర్తు చేశారు.

బాలికలకు విద్య, అవకాశాలలో సమాన ప్రవేశం కల్పించినప్పుడు వారు అబ్బాయిల కంటే ఎక్కువ సాధించారని ముర్ము చెప్పారు. ఇక మన పూర్వీకులు వేసిన పునాదులపై మన దేశాన్ని కొత్త శిఖరాలకు (మిగతా 2లో)

## 'స్పర్శ్' ఔట్రీచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోర్టు అథారిటీ ఛైర్మన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఛైర్మన్, కె. రామమోహనరావు, ఐఏఎస్, విశాఖపట్నంలోని కమ్యూనిటీ హాల్, ఏరియా అకౌంట్స్ ఆఫీస్ (నేవీ), డిఫెన్స్ అకౌంట్స్ చెన్నై ఆధ్వర్యంలో డిపిడిఓ వైజాగ్ నిర్వహించిన 'స్పర్ష్' ఔట్రీచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రక్షణ మంత్రిత్వ శాఖ పెన్షనర్‌ల కోసం ఒక స్పర్ష్ పోర్టల్ మరియు మాడ్యూల్‌ను డిఫెన్స్ / డిఫెన్స్ సివిలియన్ పెన్షనర్లందరికీ 'వన్ స్టాప్ వన్ సొల్యూషన్'గా రూపొందించింది.

కె. రామమోహనరావు, ఐఏఎస్, ఛైర్మన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ పెన్షనర్లకు స్పర్ష్ ప్రోగ్రామ్ ప్రయోజనం గురించి ప్రత్యేక చిరునామా నోట్ అందించారు. టి. జయశీలన్, ఐడిఎఎస్, ఐడిఎఎస్ డిఫెన్స్ అకౌంట్స్, కంట్రోలర్, చెన్నై కొత్త వ్యవస్థ యొక్క ప్రయోజనాలను వివరించారు మరియు పింఛనుదారులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఇంకా, పింఛనుదారులు లేవనెత్తిన ఫిర్యాదులు పరిష్కారం కోసం తీసుకోబడతాయి.

ఈ కార్యక్రమానికి విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల నుండి మాజీ సైనికులు, రిటైర్డ్ డిఫెన్స్ సివిల్స్ మరియు వారి కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పింఛనుదారులకు వారి పెన్షన్ ఖాతాను లెగసీ సిస్టమ్ నుండి కొత్త సిస్టమ్ SPARSHకి మార్చడం వల్ల ప్రోగ్రామ్ చాలా ఉపయోగకరంగా ఉంది. ఈ రకమైన వినూత్న/ యూజర్ ఫ్రెండ్లీ స్కీమ్‌ను రూపొందించడానికి ప్రభుత్వ చొరవను పాల్గొనేవారు ప్రశంసించారు.

## అప్పులపై ఇకనైనా దుష్ప్రచారం ఆపండి



ఏపీలో గత టీడీపీ ప్రభుత్వ తప్పులు, అప్పుల వల్లే రాష్ట్రానికి తిప్పలని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు విడుదల చేసిన పత్రికా ప్రకటనపై బుగ్గన వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా బుగ్గన.. యనమల గారూ! మీది కునుకు పాటా?'ఉనికి'కి పాట్లా? అని ప్రశ్నించారు. అప్పులపై మీ 'అంచనా'లు తలకిందులైనా మీ అసత్య ప్రచారం ఆపరా ? అని నిలదీశారు. ఎఫ్ఆర్బీఎం, కేంద్రం, కాగ్ లను మించి..ఆర్థిక వ్యవస్థకు సంభంధం లేని వాళ్ళే టీడీపీ ఆస్థాన ఆర్థిక నిపుణులా ? అని అడిగారు. 2021-22 కాలంలో 15వ ఆర్థిక సంఘం ద్రవ్యలోటు పరిమితిని 4.5% విధిస్తే, కోవిడ్ విధి వైపరీత్యంలోనూ వైసీపీ ప్రభుత్వం కేవలం 2.1 % మాత్రమే అప్పు చేశామన్నారు.

వైసీపీ సర్కార్ మొత్తం రూ. 1,85,000 కోట్లు డీబీటీ పద్ధతిలో పారదర్శకంగా సాయం చేయగా, అందులో సుమారు రూ.1,35,000 కోట్లు (73%) బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు లబ్ధిదారులుండడం వైసీపీ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని ఆర్థిక మంత్రి బుగ్గన తెలిపారు. తమ ప్రభుత్వమున్నంత వరకూ రాష్ట్ర ఆర్థిక నిర్వహణకు ఏ ఇబ్బంది లేదు..రాదన్నారు. ఆంధ్రప్రదేశ్ (మిగతా 2లో)

## శంకర్‌ఫౌండేషన్‌కు "శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధన సంస్థ"గా కేంద్ర ప్రభుత్వంచే అరుదైన గుర్తింపు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర జిల్లాలో నాణ్యమైన కంటి వైద్యసేవలు అందించడంలో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్, నాయుడుతోట, విశాఖపట్నంకు కేంద్ర ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధన సంస్థ"గా గుర్తింపు పొందింది. ఈ గుర్తింపు ద్వారా కంటి వైద్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పరిశోధనలో నూతన ఒరవడులను ఆవిష్కరించుకొనే దిశగా ప్రయాణించాలని కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ గుర్తింపు ద్వారా కంటి వైద్యంలో పలు పరిశోధనలు చేసి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.

ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ గ్రూప్ సీఈఓ కె.బి.ఎన్ మణిమాల సంస్థకు లభించిన గుర్తింపునకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. కంటి వైద్యంలో పలు పరిశోధనలను ప్రారంభించామని ఆమె తెలియజేశారు. ఈ గుర్తింపుతో శంకర్ ఫౌండేషన్ ప్రభుత్వ ప్రాజెక్ట్ సిస్ఐర్ ప్రాజెక్ట్‌ను నిర్వహించవచ్చును.

హాస్పిటల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినేని రవీంద్ర, డాక్టర్ బీరేంద్ర బిస్వాల్, డాక్టర్ అనిల్ కుమార్ గీతా పావని సారథ్యంలో పరిశోధనలు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ గుర్తింపులో ఘనత సాధించిన హాస్పిటల్ ఉద్యోగులకు, డాక్టర్లను మరియు పారామెడికల్ సిబ్బందికి మణిమాల కృతజ్ఞతలు తెలిపారు.



హాస్పిటల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెం ట్ ద్వారా ఈ ఆశయాలను సాధించడానికి అనేక చర్యలను ఇప్పటికే ప్రారంభించారు. ఇప్పటివరకు హాస్పిటల్ నాలుగు లక్షల కంటి శస్త్ర చికిత్సలు పూర్తిచేసే దిశగా అడుగులు వేసిందని ఆమె తెలిపారు. ఇందులో 68% శస్త్రచికిత్సలు పేద బడుగు వర్గాలకు ఉచితంగా నిర్వహించామని ఆమె తెలిపారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ముత్తంశెట్టి

భీమిలిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన ర్యాలీ

కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో భీమిలిలో నిర్వహిస్తున్న ఐకాప్ పై అవగాహన కల్పించడానికి అవగాహన ర్యాలీని, జివిఎంసి జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ మంగళవారం ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఇందులో విద్యార్థులు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రైతుల ఖాతాలలో నగదు జమ

అందని వారు ఆ పథకం ద్వారా లబ్ధి చేకూర్చిన నెలలోపు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే వెరిఫై చేసి ప్రభుత్వం ఏటా రెండు దఫాలు ప్రయోజనాన్ని అందచేస్తోంది. డిసెంబర్ నుంచి మే వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిని జూన్‌లో అందిస్తుండగా జూన్ నుంచి నవంబర్ వరకు అమలైన పథకాల ప్రయోజనాన్ని మిగిలిపోయిన అర్హులకు డిసెంబర్‌లో అందిస్తోంది.

దీంతోపాటు కొత్తగా జూన్ 22 నుంచి నవంబర్ వరకు పెన్షన్ కార్డులు, బియ్యం కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు, ఇళ్ల పట్టాలకు సంబంధించి అర్హుల వెరిఫికేషన్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ నెల 30వ తేదీన తుది జాబితాను ప్రకటిస్తారు. జనవరి 1 నుంచి పెంచిన పెన్షన్‌తో పాటు అన్ని కార్డులను వలంటీర్లు ఇంటికే వచ్చి అందిస్తారు.

### లాక్ డౌన్ వదంతులు నమ్మవద్దు

కేంద్రం క్లారిటీ కొన్ని రకాల మీడియాలలోనూ, యూట్యూబ్ ఛానల్స్ లోనూ వస్తున్న వార్తలు పుకార్లేనని, ప్రభుత్వం అటువంటి చర్యల దిశగా ఆలోచనలు చేయడం లేదని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో విమానాలను రద్దు చేయాల్సిన అవసరం లేదని, కర్ఫ్యూను అమలు చేయాల్సిన పరిస్థితి కూడా లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే కేంద్రం కర్ఫ్యూ ఆలోచనే లేదని పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దని సూచించింది.

### పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖకు జాతీయ అవార్డు

శాఖ నుండి పి ఆర్ ఎస్ ఐ సంయుక్త కార్యదర్శి ఎమ్.కె.వి.ఎల్.నరసింహం, కోశాధికారి ఎన్.వి.నరసింహం, కార్యవర్గ సభ్యులు బి.వి.విజయ ప్రసాద్, శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయిలో రాణిస్తున్న నగర విద్యార్థులు

అవసరమైన సహకారం, మార్గదర్శకం అందించడం జరుగుతోందన్నారు. జాతీయ స్థాయిలో రాణిస్తున్న పాఠశాల విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అటల్ టింకరింగ్ లాబ్స్-ఏపి రీజినల్ మెంటార్ వి.రాజ శేఖర్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, శ్రీ శారద విద్యనిలయం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పది: రాష్ట్రపతి ముర్ము

తీసుకువెళ్లేలా చూడాల్సిన బాధ్యత భారతదేశంలోని యువకులందరికీ ఉందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ కు గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉందని రాష్ట్రపతి అన్నారు.

గొప్ప సాంస్కృతిక వారసత్వం, విభిన్న జనాభా కలిగిన నగరం హైదరాబాద్ . ఇది విభిన్న ఆలోచనలు, దృక్కోణాల సమ్మేళనంగా మారిపోయింది. ఈ వైవిధ్యమే హైదరాబాద్ ప్రధాన బలం. అభివృద్ధికి కేంద్రంగా నగరం విజయానికి దోహదపడింది' అని అభిప్రాయపడ్డారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా హైదరాబాద్ విమోచన 75వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

### అప్పులపై ఇకనైనా దుష్ప్రచారం ఆపండి-యనమలకు బుగ్గన హితవు-2 లక్షల కోట్లు తగ్గించడంపై

అప్పులు, ఆర్థిక నిర్వహణపై ప్రతిపక్షాలది పూటకో మాటని బుగ్గన ఆరోపించారు. ఏపీ అప్పులపై తెలుగుదేశం పార్టీ అధినేత, శాసన మండలి ప్రతిపక్షనేత, అధికార ప్రతినిధుల అయోమయం హాస్యాస్పదమన్నారు. అనుకూలమైన గణాంకాలు వాడడం, ప్రతికూలమైన వాటిని పక్కన పెట్టడంలో టీడీపీ దిట్ట అన్నారు. మీరు చేసిన తప్పులు, అప్పులు, పెట్టిపోయిన బకాయిల వల్లే కదా ఆంధ్రప్రదేశ్ కు ఇన్ని తిప్పలు? మీ అప్పులు, వడ్డీలు కడుతూ అందిస్తోన్న ప్రజా సంక్షేమ ప్రవాహంపైనా మీ ఈర్ష?, ద్వేషం? తప్పుల మీద తప్పులతో అప్పుల ఊబిలో నిలువునా ముంచాకే కదా మా ప్రభుత్వం ఏర్పాటైందని గుర్తుచేశారు.

25 ఏళ్ళ అనుభవం అంటూ యనమల గారు అసత్యాలు చెబుతుంటే, 40 ఏళ్ళ అనుభవమున్న చంద్రబాబు ఏపీ ప్రజలకు తన జోస్యాలతో తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని బుగ్గన విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 2014 వరకు (1956-2014) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులు రూ.1,20,556 కోట్లు కాగా, ఆ తర్వాత విభజన అనంతరం వచ్చిన తెలుగుదేశం తన ఐదేళ్ల వ్యవధిలో రూ.2,69,462 కోట్లు అప్పు చేసిందన్నారు. దీనర్థం 58 ఏళ్ల సంవత్సరాల్లో వివిధ ప్రభుత్వాల అప్పు కంటే మీ ఐదేళ్ల హయాంలో చేసిన అప్పు 124 శాతం పెరుగుదలా కాదా అని బుగ్గన ప్రశ్నించారు. అడ్డదిడ్డంగా మీరు అప్పులు చేసినా, వాటిని చక్కదిద్దుకుంటూ, పేరుకుపోయిన బకాయిలను మా ప్రభుత్వంలో కోవిడ్ విపత్తును ఎదుర్కొంటూనే బాధ్యతగా చెల్లిస్తూ మార్చి,2022 నాటికి వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పు రూ 3,82,165 కోట్లన్నారు. 2019 తో పోల్చితే వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పు కేవలం 42 శాతం పెరిగిందన్నారు.

యనమల గతంలో ప్రెస్ నోట్ (06-10-2022న)లో రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులంటూ రాసుకొచ్చారని, తాము ప్రెస్ మీట్లో అవగాహన కలిగించాక తాజాగా (25-12-2022న) విడుదల చేసిన ప్రెస్ నోట్లో రూ.6,38,000 కోట్ల అప్పు అంటున్నారని బుగ్గన గుర్తుచేశారు. ఒక్క ప్రెస్ మీట్ తో 2 లక్షల కోట్లు తగ్గించారని, ఇంకో ప్రెస్ మీట్ పెట్టి మీకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరిస్తే అప్పుడైనా మీరు వాస్తవ పరిస్థితులకు దగ్గరగా వస్తారేమో అని సెటైర్లు వేశారు. మీ తప్పుల లెక్కలు, లెక్కతేలని అప్పుల విషయంలో ఇంకో ప్రెస్ మీట్ కల్లా మీరు కచ్చితంగా సెట్ అవుతారని భావిస్తున్నామన్నారు.

## మంత్రి విడదల రజినికి ఏపీ హైకోర్టు నోటీసులు




**అమరావతి:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గ్రానైట్ తవ్వకాలకు సంబంధించిన ఎన్‌ఓసీని జారీ చేయడంలో నిబంధనల ఉల్లంఘించిన కారణంగా ఈ నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కడప లోక్‌సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి మామ ప్రతాప్ రెడ్డికీ హైకోర్టు నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు. స్థానిక తహశీల్దార్‌కు కూడా న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది.

ఎన్టీఆర్ జిల్లా మ్నైరకపూడిలోని 91 ఎకరాల అసైన్డ్ భూమిలో గ్రానైట్ తవ్వకాలకు అనుమతి ఇవ్వడంలో మంత్రి విడదల రజిని నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన ఎన్‌ఓసీని జారీ చేయడం వెనుక మంత్రి హస్తం ఉందంటూ ఇదివరకు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటీషన్‌ను ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఇవ్వాళ విచారణ చేపట్టింది. పిటీషన్ తరపు న్యాయవాది వాదనలను ఆలకించింది.

అనంతరం ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందంటూ విడదల రజినికి నోటీసులను జారీ చేసింది. మంత్రితో పాటు స్థానిక మెరకపూడి తహసీల్దార్, సీఐ, ఎస్ఐకు కూడా నోటీసులు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది. ఈ మూడు వారాల్లోగా ఏపీ హైకోర్టుకు విడదల రజిని వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. అసైన్డ్ భూములను సాగు చేసుకుంటోన్న రైతుల నుంచి చట్టవిరుద్ధంగా మైనింగ్‌కు ఎన్‌ఓసీ ఇచ్చారనే ఆరోపణలకు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

## 1981 నాటి విషయాన్ని బయటపెట్టిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి భార్య సుధా మూర్తి

**బెంగళూరు:** ప్రపంచ ఐటీ దిగ్గజ కంపెనీల్లో ఒకటైన ఇన్ఫోసిస్ ప్రస్తుత మార్కెట్ వ్యాల్యూయేషన్ దాదాపు 80 బిలియన్ డాలర్లకు సమానం. భారతీయ కరెన్సీలో సుమారు రూ.6.6 లక్షల కోట్లకు పైమాటే. ఇన్ఫోసిస్ ఈ స్థాయి దిగ్గజ కంపెనీగా రూపాంతరం చెందడానికి ముందు 1981లో ఒక చిన్న స్టార్టప్‌గా ప్రస్థానాన్ని మొదలుపెట్టింది. ప్రస్తుతం మెజారిటీ వాటాదారైన ఎన్ఆర్ నారాయణ మూర్తి కంపెనీ సహ-వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఉన్నారు. రూ.10 వేల పెట్టుబడితో సహ-వ్యవస్థాపకుడు కాగలిగారు. ఆ పదివేలు కూడా తన భార్య సుధా మూర్తి నుంచి అప్పుగా తీసుకుని ఇన్వెస్ట్ చేశారు. ఆ పదివేలే ప్రస్తుతం సుసంపన్నులను చేసింది. అయితే ఆనాడు భర్తకు రూ.10 వేలు ఇవ్వడానికి సంబంధించిన ఆసక్తికర కారణాలను సుధా మూర్తి తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

భర్త నారాయణ మూర్తికి తెలియకుండా కొన్నేళ్లపాటు దాచిపెట్టిన వ్యక్తిగత అత్యవసర నిధి నుంచి రూ.10 వేలు అప్పుగా ఇచ్చానని ఆమె గుర్తుచేసుకున్నారు. భర్తకు తెలియకుండా ఈ డబ్బును కూడబెడుతూ వచ్చానని ఆమె చెప్పారు. " నీ దగ్గర ఎల్లప్పుడూ ఎంతోకొంత డబ్బు ఉండాలని పెళ్లైనప్పుడు మా అమ్మ చెప్పింది. అత్యవసరాల్లో మాత్రమే ఈ డబ్బును ఉపయోగించాలని సూచించింది. చీరలు, బంగారం లేదా ఇతర వస్తువుల కోసం ఖర్చు చేయొద్దని తెలియజెప్పింది. అమ్మ చెప్పిన సలహాను పాటించాను. ప్రతి నెలా నా జీతం, భర్త శాలరీ నుంచి కొంత మొత్తం దాయడం మొదలుపెట్టాను. ఈ విషయం నారాయణమూర్తికి తెలియదు. 1981లో ఈ ఎమర్జెన్సీ ఫండ్ రూ.10,250 అయ్యింది. ఈ డబ్బే నారాయణ మూర్తి ఎంజెల్ ఇన్వెస్టర్‌గా అవకాశాన్నిచ్చింది. రూ.10 వేలు అప్పుగా ఇచ్చాను. ప్రస్తుతం ఇన్ఫోసిస్ ప్రపంచంలోని అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటిగా ఉంది" అని సుధామూర్తి చెప్పారు.

" ఒక యువకుడిగా ఆయనకు(నారాయణమూర్తి) కలలు ఉన్నాయి. అవి జరుగుతాయో లేదో నాకు తెలియదు. కానీ కష్టపడి పనిచేసే వ్యక్తి అని మాత్రం నాకు తెలుసు. ఏదో ఒకటి చేయాలని ఆయన తపన పడేవారు. అందుకే దీనిని ఎమర్జెన్సీగా భావించాను. డబ్బు ఇవ్వలేదని జీవితాంతం పశ్చాత్తాపం పడడం కంటే విఫలమైనా ఫర్వాలేదని నాకు అనిపించింది. అందుకే ఇన్ఫోసిస్ ప్రారంభించడానికి అవసరమైన పెట్టుబడి రూ.10 వేలు భర్తకు ఇచ్చాను" అని కారణాన్ని ఆమె వెల్లడించారు. మనీకంట్రోల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను పంచుకున్నారు. సాఫ్ట్‌వేర్ విప్లవం అవశ్యకతను ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కాగా 1981లో ఒక బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్‌లో నారాయణ మూర్తి సహా ఆరుగురు సాఫ్ట్‌వేర్ నిపుణులు ఇన్ఫోసిస్‌కు అంకురార్పణ చేసిన విషయం తెలిసిందే.

## వడ్డీరేట్లు పెరిగినా గృహ విక్రయాల్లో రికార్డ్

**ఢిల్లీ:** దేశంలో ఇళ్లకు ఆదరణ కొనసాగుతోంది. సొంతింటి కలను నిజం చేసుకునే క్రమంలో పెరుగుతున్న ధరలు, వడ్డీ రేట్లను సైతం ప్రజలు లెక్క చేయడం లేదని తేలింది. దేశంలో ఏడు ప్రధాన నగరాల్లో ఈ ఏడాది జరిగిన గృహ విక్రయాల సంఖ్యను గమనిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది. పైగా ఎన్నడూలేని రీతిలో రికార్డు స్థాయిలో విక్రయాలు ఈ ఏడాదే నమోదు కావడం గమనార్హం. దీంతో నివాస గృహ విక్రయాల విషయంలో 2014 పేరిట ఉన్న రికార్డును ఈ ఏడాది చెరిపివేసిందని ప్రాపర్టీ కన్సల్టెంట్ అన్‌రాక్ (%గూఋతీశీఙ%) తన నివేదికలో తెలిపింది. రుణ వడ్డీ రేట్లు పెరిగినా గృహాలకు డిమాండ్ తగ్గలేదని పేర్కొంది. కొవిడ్ ముందు నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి తెలిపింది.

2021లో 2,36,500 యూనిట్ల గృహ విక్రయాలు జరగ్గా.. ఈ ఏడాది 54 శాతంగా వృద్ధితో 3,64,900 యూనిట్లు అమ్ముడైనట్లు అన్‌రాక్ తెలిపింది. ఢిల్లీ- ఎన్‌సీఆర్, ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, పుణె నగరాలను ఇందుకు ఉదాహరణంగా తీసుకుంది. ఈ ఏడు నగరాల్లో 2014లో 3.43 లక్షల యూనిట్ల గృహ విక్రయాలు జరిగాయి. ఇప్పటి వరకు అదే రికార్డు ఉంది. తాజాగా ఆ రికార్డు చెరిగిపోయింది.

ఈ ఏడాది అత్యధికంగా ముంబయి మెట్రో రీజియన్‌లో 1,09,700 యూనిట్లు అమ్ముడైనట్లు అన్‌రాక్ తెలిపింది. ఆ తర్వాతి స్థానంలో ఢిల్లీ- ఎన్‌సీఆర్ (63,712), పుణె (57,146), బెంగళూరు (49,478) ఉన్నాయి. హైదరాబాద్‌లో గతేడాది 25,406 యూనిట్లు విక్రయమవ్వగా.. ఈ ఏడాది ఏకంగా 87 శాతం వృద్ధితో 47,487 యూనిట్లు విక్రయమైనట్లు నివేదిక తెలిపింది. చెన్నై 29 శాతం వృద్ధితో 16,097 యూనిట్లు, కోల్‌కతాలో 21,220 యూనిట్ల ఇళ్ల కొనుగోళ్లు జరిగినట్లు పేర్కొంది. నివాస స్థలాల ధరలు, వడ్డీ రేట్లు పెరుగుదల, భౌగోళిక రాజకీయ అస్థిర పరిస్థితులు వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ ఈ ఏడాది నివాస గృహ విక్రయాలు గణనీయమైన వృద్ధిని సాధించాని అన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ పురి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దక్షిణ కొరియాలో అరుదైన ఇన్ఫెక్షన్.. ఒకరి మృతి

దక్షిణ కొరియాలో కొత్తరకం ఇన్ఫెక్షన్ బయటపడింది. మెదడుకు సోకే అమీబాతో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఇప్పటికే చైనాలో సరికొత్త రకం కొవిడ్-19 వ్యాప్తితో ఆసియా దేశాలు వణికిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా మెదడుకు సోకే అరుదైన ఇన్ఫెక్షన్ దక్షిణ కొరియాలో వెలుగు చూసింది. ఇప్పటికే ఒక వ్యక్తి ప్రాణాలను కూడా బలిగొంది. 'నెగ్లెరియా ఫౌలెరి'గా పిలిచే ఈ ఇన్ఫెక్షన్ సోకి 50 ఏళ్ల వ్యక్తి మరణించాడు. ఈ ఇన్ఫెక్షన్‌ను మెదడును తినే అమీబాగా పేర్కొంటారు. ఈ వ్యక్తికి థాయ్‌లాండ్‌లో ఇది సోకి ఉండొచ్చని భావిస్తున్నారు. ఇతడు మూడు నెలలు అక్కడే ఉండి.. డిసెంబర్ 10న దక్షిణ కొరియాకు చేరుకొన్నాడు. ఈ విషయాన్ని 'ది కొరియా డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ'(కేడీసీఏ) ధ్రువీకరించింది.

**ఏమిటీ 'నెగ్లెరియా ఫౌలెరి'..?**

నెగ్లెరియా ఒక రకమైన ఏక కణ సూక్ష్మజీవి. సాధారణంగా అమీబాలు ప్రకృతిలో చాలా చోట్ల ఉంటాయి. మంచినీరు, నీటి లీకేజీల్లో, కాల్వలు, నదులు, మట్టిలో ఇవి జీవిస్తుంటాయి. అన్నిరకాల అమీబాలు మనుషుల ప్రాణాలు తీయవు. కానీ, వీటిల్లో నెగ్లెరియా రకం అమీబా మనుషులకు సోకుతుంది. అమెరికాకు చెందిన 'సెంటర్ ఫర్ డీసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' ప్రకారం నెగ్లెరియా ఫౌలెరి ముక్కుద్వారా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది ఆ తర్వాత మెదడుకు చేరుతుంది. అక్కడ మెదడులోని కండరాలు, నరాలను దెబ్బతీస్తుంది. ఇది 'ప్రైమరి అమీబిక్ మెనింజోఎన్‌సైఫలిటిస్' (పీఎంఏ) అనే ఇన్ఫెక్షన్‌ను కలగజేస్తుంది. ఇది ప్రాణాంతకమైంది. ముఖ్యంగా వాతావరణంలో ఉష్ణోగ్రత పెరిగినప్పుడు ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది.

**దీని లక్షణాలు ఏమిటీ..?**

పీఎంఏ ఇన్ఫెక్షన్ సోకితే కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వికారం, వాంతులు, ముక్కు బిగుసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ఇన్ఫెక్షన్ తీవ్రమైతే మూర్ఛ, గందరగోళం వంటి లక్షణాలతోపాటు.. రోగి కోమాలోకి కూడా పోవచ్చు. ఈ ఇన్ఫెక్షన్ చాలా తీవ్రమైంది. అమెరికాలో 1962 నుంచి 2021 వరకు 154 మందిలో ఇది కనిపిస్తే.. వారిలో కేవలం నలుగురు మాత్రమే బతికారు. ఇది మనుషుల్లో ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకపోవడం మాత్రం ఊరటనిస్తుంది.

**చికిత్స, వ్యాక్సిన్లు ఉన్నాయా..?**

కొన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. కానీ, ప్రభావవంతమైన చికిత్సను కనుగొనలేదు. కొన్ని రకాల ఔషధ సమ్మేళనాలతో దీనికి వైద్యం చేస్తారు. యాంఫొటెరసిన్ బి, అజిత్రోమైసిన్, ఫ్లూకోనజోల్, రిఫాపిన్, మిల్టెఫోసిన్, డెక్సామెథాసిన్ వంటి వాటిని వాడతారని సీడీసీ పేర్కొంది.

## ప్రధాని సోదరుడు ప్రహ్లాద్ మోదీ కారుకు ప్రమాదం

మైసూరు: ప్రధాని నరేంద్ర మోదీ సోదరుడు ప్రహ్లాద్ మోదీ(%ూతీఋష్ట్ర్రఋఉ వీశీఉఱ%) ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ప్రహ్లాద్ మోదీతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరందరినీ మైసూరులోని ఎస్‌జే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మధ్యాహ్నం 2గంటల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని బందిపురా వెళ్తుండగా.. మైసూరు సమీపంలో ప్రహ్లాద్ మోదీ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

ఈ ఘటన సమయంలో కారులో ప్రహ్లాద్ మోదీతో పాటు ఆయన భార్య, కొడుకు, కోడలు, మనుమడు ఉన్నారు. ప్రమాదంలో కారులో ఉన్న అందరికీ స్వల్ప గాయాలు కావడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్టు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది. సమాచారం అందుకున్న మైసూరు ఎస్పీ సీమా లట్కర్ ఆస్పత్రికి వెళ్లారు.

| | |
|---|---|
| బుధవారం 28-12-2022<br>శుభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం హేమంత రుతువు<br>పుష్య మాసం | పంచాంగం |
| తిథి | : శు. షష్ఠి రా. 08.50 |
| నక్షత్రం | : శతభిషం మ. 12.50 |
| వర్జ్యం | : రా. 06.57 ల 08.28 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


### ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి వెంటనే రైతులు ఖాతాలలో నగదు జమచేయాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం తక్షణమే పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన6 రోజులు కి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలి. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కొమరాడ మండలం కుమ్మరి గుంట పంచాయతీ డంగభద్ర గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు హెచ్ రామారావు మాట్లాడుతూ ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినప్పటికీ ఆ దిశగా పూర్తిస్థాయిలో దాన్యం కొనుగోలు సజావుగా సాగడం లేదని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాము ఎందువల్ల అంటే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని, ఇటు రైతు భరోసా కేంద్రంలో ఉన్న సిబ్బంది ఒక మాట రైస్ మిల్లర్ల యాజమాన్యం ఒక మాట ఆడే పరిస్థితి ఉందని ఎందువలన అనగా రైస్ మిల్లర్లు వంద కేజీల బస్తా కి నాలుగు కిలోలు చెప్పున్న అదనంగా తీసుకొంటున్నారని ఇలాంటి సందర్భంలో రైతులు కూడా చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అలాగే ప్రభుత్వం ఇచ్చిన రవాణా చార్జీలు చాలక రైతులు వేలాది రూపాయలు భారాన్ని భవిష్యత్తులో మోయాల్సి వస్తుందని. కావున ఇలాంటి సందర్భంలో అధికారులు చెప్పిన విధంగా కాకుండా ఎవరైతే రైతులకు ఇబ్బంది పెట్టే రైతుల వద్దనుండి అదనంగా ధాన్యం దోచుకుంటున్నా రో ఆ రైస్ మిల్లర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సందర్భంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి నియమించి అక్కడ జరుగుతున్న ధాన్యం దోపిడీని నివారించాలని అలాగే తేమ పేరుతో మిల్లర్లు అదనంగా ధాన్యం తీసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను నివారించాలని లేని యెడల కొమరాడ మండలంలో ఉన్న రైతులను ఐక్యం చేసి ఆందోళన ఉధ్రుతం చేస్తామని నాయకుల న్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన రైతుల భాస్కరరావు వాసు వెంకట్రావు సోములు పాల్గొన్నారు.

### నటులు వంకాయల సత్యనారాయణమూర్తి వర్ధంతి. (డిసెంబర్ 28)



వంకాయల సత్యనారాయణ ఒక తెలుగు నటుడు. సహాయ నటుడిగా దాదాపు 180 తెలుగు సినిమాలలో నటించాడు. ఈయన 1940 డిసెంబరు 28న విశాఖపట్నంలో జన్మించారు . బి. కాం లో బంగారు పతకం సాధించారు . 1960 లో షూటింగ్ పోటీలో భారతదేశంలోనే మొదటి స్థానం పొందారు . చదువు, క్రీడల్లో ప్రతిభ ఆధారంగా ఆయనకు హిందుస్థాన్ షిప్ యార్డులో ఉద్యోగం వచ్చింది. 1970 లో నాటకరంగంలోకి ప్రవేశించారు . 1976 లో నీడ లేని ఆడది సినిమాతో సినీరంగ ప్రవేశం చేశారు . దాదాపు 180కి పైగా సినిమాల్లో ఎక్కువగా సహాయ నటుడి పాత్రలు పోషించారు . సీతాకోక చిలుక, సూత్రధారులు, సీతామాలక్ష్మి, దొంగకోళ్ళు, ఊరికిచ్చిన మాట, విజేత, స్టేషన్ మాస్టర్, మావి చిగురు లాంటి సినిమాల్లో ఆయన చెప్పుకోదగ్గ పాత్రలు పోషించాడు. పలు టెలివిజన్ ధారావాహికల్లో కూడా కనిపించారు . ఆయన చివరి సినిమా కారం దోసె. ఆయన భార్య శకుంతల. వీరికి ఇద్దరు కుమార్తెలు.

1958లో కొచ్చిన్‌లో ఎన్‌సిసి క్యాడెట్లకు జరిగిన పోటీలలో ఆలిండియా ఉత్తమ జూనియర్ క్యాడెట్‌గా నిలిచారు.

అదే సంవత్సరం కొచ్చిన్‌లో ఎన్‌సిసి క్యాడెట్లకు జరిగిన పోటీలలో ఆలిండియా ఛాలెంజ్ బోట్ రోయర్ బహుమతిని గెలుచుకున్నారు. 1960లో ఢిల్లీ రిపబ్లిక్ డే కవాతులో పాల్గొన్నారు.

అదే సంవత్సరం ఆగస్టులో షూటింగ్ కాంపిటీషన్‌లో భారతదేశంలోనే మొదటి స్థానం పొందారు.

కొంతకాలంగా శ్వాస సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న వంకాయల సత్యనారాయణమూర్తి 2018 మార్చి 12 న మరణించారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

## అమెరికాలో మంచు తుపాను.. తెలుగు దంపతుల మృతి

**అరిజోనా:** అమెరికాలోని అరిజోనాలో మంచుతుపాను బీభత్సం సృష్టించింది. ఈ ప్రకృతి విలయంలో గుంటూరు జిల్లాకు చెందిన ముద్దన నారాయణ, హరిత దంపతులు ప్రాణాలు కోల్పోయారు. పెదనందిపాడు మండలం పాలపర్రు వీరి స్వస్థలం. హరిత మృతదేహాన్ని వెలికితీయగా.. నారాయణ కోసం గాలిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లోనే వీరిద్దరూ స్వగ్రామానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## కొవిన్‌లో భారత్ బయోటెక్ 'ఇన్‌కొవాక్'.. ధర 800

**హైదరాబాద్:** కొవిడ్- 19 వ్యాధికి భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన చుక్కల మందు టీకా 'ఇన్‌కొవాక్' ధరను ఆ సంస్థ ప్రకటించింది. ముక్కు ద్వారా తీసుకునే ఇన్‌కొవాక్ టీకాను ప్రైవేటు మార్కెట్‌లో ?800కు విక్రయించనున్నట్లు తెలిపింది. ప్రభుత్వానికి ?320కే సరఫరా చేయనున్నట్లు వెల్లడించింది. కొవిన్ యాప్ ద్వారా టీకా అందుబాటులో ఉంటుందని భారత్ బయోటెక్ తెలిపింది. 18 ఏళ్ల వయసు దాటిన వారు ఈ టీకాను బూస్టర్ డోస్‌గా తీసుకునేందుకు కేంద్రం ఆమోదించిన విషయం తెలిసిందే.

# కోవిడ్ ఎదుర్కొనుటకు సర్వం సన్నద్ధం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కోవిడ్ ను ఎదుర్కోవడానికి పార్వతీపురం మన్యం జిల్లా సర్వం సిద్ధంగా ఉంది. ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో తనిఖీ చేశారు. జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ చినమేరంగి, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డా.బి.నవ్య సీతంపేట, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ పాలకొండ, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత సాలూరు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు పెద బొండపల్లి, బందలుప్పి., ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు మంగళ వారం మాక్ డ్రిల్ లో భాగంగా పరిశీలించారు. జిల్లాలో కోవిడ్ వ్యాప్తి నివారణకు ఇప్పటికే చర్యలు చేపట్టిన జిల్లా యంత్రాంగం జిల్లాలో కోవిడ్ చికిత్స పరికరాలను సిద్ధం చేసి ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనుటకు అన్ని వర్గాలను సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో కేంద్రంలో జిల్లా ఆసుపత్రితో సహా సాలూరు, పాలకొండ లలో ఏరియా ఆసుపత్రిలు, సీతంపేట, కురుపాం, చినమేరంగి, భద్రగిరి సామాజిక ఆసుపత్రులు రిఫరల్ ఆసుపత్రులుగా నిర్ణయించారు. జిల్లాలో మొత్తం ఫంక్షనల్ ఆక్సిజన్ సపోర్టెడ్ ఐసోలేషన్ బెడ్ల సంఖ్య: 128

ఫంక్షనల్ ఐసియు పడకలు: 8

వెంటిలేటర్ పడకలు : 50

అందుబాటులో ఉన్న మొత్తం అంబులెన్స్ లు : 12

నెబ్యులైజర్లు : 18

ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు : 112

ఆక్సిజన్ సిలిండర్ల సంఖ్య: 614

ఫంక్షనల్ పి.ఎస్. ఏ ప్లాంట్ ల సంఖ్య : 2

అన్ని ఆసుపత్రుల్లో తగినంత వైద్య గ్యాస్ పైప్లైన్ వ్యవస్థలు ఉన్నవి. మందులు అందుబాటులో ఉన్నాయి. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటుతో పాటు ఆసుపత్రుల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటుకు సిద్ధం చేశారు. జిల్లా ఆసుపత్రిలో మంగళ వారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అవసరమగు అన్ని పరికరాలను తనిఖీ చేశారు. స్వయంగా పల్స్ ఆక్సిమీటర్ తో పల్స్ పరీక్షించుకున్నారు. సాధారణ రోగులు, కోవిడ్ రోగులకు వేరు వేరుగా చికిత్స అందించుటకు, గర్భిణీలు, అత్యవసర శస్త్ర చికిత్సల అవకాశాలు పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జగన్నాథ రావు, రాష్ట్రీయ బాల స్వస్త్యా కార్యక్రమం ప్రాజెక్ట్ అధికారి డా.ధవళ భాస్కరరావుతో కలిసి బందలుప్పి, పెద బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కోవిడ్ సంసిద్ధతను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది కోవిడ్ సేవలు అందించుటకు సిద్ధంగా ఉన్నారు. జిల్లాలో కోవిడ్ వ్యాప్తి కాకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. రద్దీ ప్రదేశాలకు వెళ్ళ వద్దని, భౌతిక దూరం పాటించడం, తరచూ చేతులు శుభ్రం చేయడం, మాస్కు ధరించడం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.

# నేడు ద్రోణంరాజు 17వ వర్ధంతి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాజ్యసభ మాజీ సభ్యులు, ఉత్తరాంధ్ర రాజకీయ కురువృద్ధులు స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ దివంగతులై 17 సంవత్సరాలు గడిచింది. అయినప్పటికీ ఇంకా ప్రజల్లోనూ, ప్రతీ రాజకీయవేత్త మనస్సులోను ఆయన నిరంతరం ఏదో రూపంలో గుర్తు చేసుకోబడుతూనే ఉన్నారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు సిరిపురం జంక్షన్‌లోని ద్రోణంరాజు సత్యనారాయణ విగ్రహం వద్ద అభిమానులంతా ఘన నివాళులు అర్పించే కార్యక్రమం చేస్తున్నట్లు ఆయన రాజకీయ వారసుడు, స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ కుమారుడు ద్రోణంరాజు శ్రీ వత్సవ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 11 నుండి ద్రోణంరాజు సత్యనారాయణ గారి ప్రియ శిష్యుడు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లో సింధూర కళ్యాణ మండపంలో పేదలకు కొత్త చీరలు వితరణ జరుగుతుందని, అనంతరం అన్న సమారాధన కూడా జరుగుతుందని, ద్రోణంరాజు అభిమానులంతా ఈ కార్యక్రమంలో పాల్గొవాలని శ్రీ వత్సవ కోరారు.

# అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఎక్కడా రూపాయి అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి పొరపాటున ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కల్పిస్తూ నవరత్నాలు-ద్వై వార్షిక మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి తదితరులు హాజరయ్యారు. బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికాశుక్లా.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు రూ. 19.25 కోట్ల మెగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం మన అదృష్టమని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. దేశంలో నెం.1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ఆయన తీసుకున్న చర్యలు ఈ రోజు మనం క్షేమంగా ఉండేలా చేశాయని.. ఆయనే లేకుంటే పరిస్థితి అస్తవ్యస్తమయ్యేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విజయవంతంగా సాగుతోందని.. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా పథకాల ఫలాలు నేరుగా లబ్ధిదారులకే అందుతున్నాయని మంత్రి దాడిశెట్టి రాజా పేర్కొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ డా. కృతికా శుక్లా:- కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. నవరత్నాలు-ద్వై వార్షిక మంజూరు కార్యక్రమం ద్వారా జిల్లా లబ్ధిదారుల వివరాలను గౌరవ ముఖ్యమంత్రికి వివరించారు. నవరత్నాలు-ద్వై వార్షిక మంజూరు కార్యక్రమం ద్వారా కాకినాడ జిల్లాలో 12,466 మందికి రూ. 19.25 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని తెలిపారు. జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ కాపునేస్తం, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ వాహనమిత్ర తదితర పథకాల కింద వివిధ కారణాల వల్ల లబ్ధి అందకుండా మిగిలిపోయిన వారికి ప్రస్తుతం వారి ఖాతాల్లో నేరుగా నగదు జమవుతోందని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా.. లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ పేదల సంక్షేమం, మహిళా సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తోందని.. ఈ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ క్యాలెండర్‌లోని పథకాలకు అర్హత ఉండి.. వివిధ కారణాలతో మిగిలిపోయిన లబ్ధిదారులను గుర్తించి ఏటా జూన్, డిసెంబర్‌లో లబ్ధి చేకూర్చడం జరుగుతోందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయకుమార్, వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనవరి రెండవ తారీఖున వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అనకాపల్లి దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే మహోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి నాడు తెల్లవారుజామున మూడు గంటలకు సుప్రభాత సేవ తర్వాత నాలుగు గంటల నుండి స్వామివారి దర్శనాలు కల్పించడం జరుగుతుందన్నారు. భక్తులు అర్ధరాత్రి నుంచి కాకుండా తెల్లవారుజామునే వచ్చి క్యూ లైన్ లో వేచి ఉండి మాస్కులు ధరించి కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్వామివారిని దర్శించుకోవలసిందిగా కోరారు. రెండవ తారీకు ముందు రోజు ఏర్పాట్లను యువ నాయకులు దాడి జైవీర్ మరొకసారి పర్యవేక్షిస్తారని అన్నారు. తిరుపతి వెళ్ళలేని భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దేవస్థానం కార్యనిర్వహణ కార్యదర్శి రమాబాయి 81వ ఇంచార్జ్ పీల రాంబాబు, 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్, కోటిపల్లి జేజి బాబు, సకల గోవింద్,ఆలయ అర్చకులు పులకండ విజయబాబు, పులకండ గిరిబాబు, పులకండ ప్రసాద్, పులకండ రాజేష్, జి భాగ్యలక్ష్మి, యల్లపు శ్రీనివాస్ దొడ్డి రమణ కోటిపల్లి శ్రీను, విల్లూరు ప్రసాద్, కొణతల పరదేశి నాయుడు, పెంటకోట కోదండపాణి, తణుకు రవి, రేబాక ఇంద్ర కుమార్, ఆడారి రవికుమార్, వేగి నాయుడు, సరగడం వెంకట్రావు, పథకంశెట్టి గోపి, కొణతల గోవింద్, కోయిలాడ నాగు నందవరపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ రైతు భూమిని ఆన్లైన్ చేసి శాశ్విత భూహక్కు పత్రాలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** బలిజిపేట మండలం, జనార్ధనవలస గ్రామంలో పాస్ పుస్తకాలు ఎమ్మెల్యే అలజంగి జోగారావు పంపిణి చేసారు.బలిజిపేట రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో మునుపెన్నడూ ఏ ప్రభుత్వం చేయని విధంగా సుమారు వందేళ్ల తర్వాత కోట్లాది రూపాయల వెచ్చించి సమగ్ర భూ సర్వే నిర్వహించి భూములు కలిగిన ప్రతి రైతుకు శాశ్వత భూహక్కు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ ఆర్ జగనన్న శాస్విత భూ హక్కు మరియు భూ రక్ష పథకం ద్వారా సమగ్ర రిసర్వే నిర్వహించి భూ వివాదాలు, భూ తగాదాలు లేని గ్రామాలను చూడాలన్నదే లక్ష్యంగా చేసుకుని రైతులు దశాబ్దరకాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అందులో భాగంగానే మన బలిజిపేట మండలం పరిధిలో మొట్టమొదటి సారిగా జనార్ధనవలస గ్రామంలో ఇటీవలనే రెవిన్యూ అధికారులచే సమగ్ర భూ సర్వే నిర్వహించి రైతులు భూమిని ఆన్లైన్ చేసి రైతులు పేరిట శాస్విత భూ హక్కును కల్పించి ఎవరికీ ఏటువంటి కర్చు లేకుండా పాసు పుస్తకాలు ప్రభుత్వం ఉచితంగా మీ వద్దకే విచ్చేసి అందజేయడం జరుగుతుంది అని పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు రైతులకు తెలియజేశారు. ఇటీవల మన గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సమయంలో రైతులు తమ భూములు కొన్ని ఆన్లైన్ లో లేకపోవడం చేత ఈ క్రాప్ అవ్వక పంట అమ్మకం సమస్య వస్తుంది అని చెప్పడం జరిగింది అని సమస్యలు తెలుసుకుని వెంటనే మండలంలోనే ముందుగా మన గ్రామంలో సమగ్ర రీ సర్వే నిర్వహించి భూములు ఆన్లైన్ చేయించి ఈరోజు మీకు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుంది అని అలానే మీరు చెప్పిన ప్రతీ సమస్యకు పరిష్కారం చేసి చూపడం జరుగుతుంది అని ఎమ్మెల్యే మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల జెడ్పీటీసీ సభ్యులు అలజంగి రవి కుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, ఏంఆర్ఓ వి వి ఎస్ శర్మ, పార్టీ అధ్యక్షులు పి మురళీకృష్ణ, సర్పంచ్ గోళ్ళు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు గోళ్ళు పకీరు నాయుడు, గోళ్ళు సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ పంటలతో విలువ అధారిత ఉత్పత్తులు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గిరిజనులు పండించే పంటలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించుటకు ప్రభుత్వం నుండి కావలసిన సహకారం కొరకు ప్రణాళికలు తయారుచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారులు, వ్యవసాయ, ఉద్యాన వనశాఖ, డి.ఆర్.డి.ఎ. అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులు వారు పండించిన పంటలను తక్కువ రేటుకే దళారులకు అమ్ముకుంటున్నారని, వారి పంటలకు ఎక్కువ ధర లభించుటకు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి గల అన్ని అవకాశాలను అన్వేశించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాల నిర్వహణలో లోపాలు, వాటి అనుసంధానత, పనితీరు మెరుగుపరచుటకు తీసుకు రావలసిన



సంస్కరణలను గూర్చి తెలియజేయాలన్నారు. పసుపు, పైనాపిల్, చింతపండు, జీడిమామిడి పంటలలో ఇప్పటికే కొన్ని ఉత్పత్తులను తయారుచేస్తున్నప్పటికి, మరిన్ని ఎక్కువ రకాల ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. మార్కెటింగు ప్రణాళికకు సంవత్సరంలో ఏ పంట ఎప్పుడు వస్తుంది, ఎంత దిగుబడి వస్తుంది వివరాలతో కేలండరు తయారుచేసి అమలుచేయాలన్నారు. జీడిపప్పు, తృణధాన్యాలను కలిపి బిస్కట్స్, న్యూట్రిషన్ పౌడరు, చిరుతిండిపదార్ధాలు తయారు చేయవచ్చునని, పసుపుతో ఆయుర్వేద, సౌందర్య ఉత్పత్తులు, అరటిపంట వ్యర్థాలతో పర్యావరణ హితమైన బోజనం ప్లేట్లు, కప్పులు తయారు చేయవచ్చునని జిల్లా కలెక్టరు తెలిపారు. చిన్న యూనిట్లు ఏర్పాటుకు ఆర్థిక సహాయం, మార్కెటింగు, బ్రాండింగు, ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ప్రచారం కొరకు ప్రభుత్వం నుండి కావలసిన సహకారం కొరకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని తెలిపారు. పైనాపిల్ ఉత్పత్తులు తయారీకి సీతంపేటలో అయిదు కోట్ల రూపాయలతో ప్రాసెసింగు యూనిట్ నెలకొల్పుటకు కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సీతంపేట ఐ.టి.టి.ఎ. ప్రాజెక్టు అధికారి బి. నవ్య తెలిపారు. పార్వతీపురం ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ ప్రస్తుతం మార్కెటింగు చేస్తున్న ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో 83,533 మందికి రూ. 11.85 కోట్ల లబ్ది

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నవరత్నాలు పథకంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 2022-23 రెండవ విడత జనవరి మాసంలో సంక్షేమ క్యాలెండర్ మేరకు ప్రతి సంవత్సరం 6 మాసాల్లో అర్హత కలిగిన లబ్ధిదారులకు, అర్హులైన ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందకుండా ఉండకూడదన్న స్థిర సంకల్పంతో, అర్హులై ఉండి పొరపాటున ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అటువంటి 2,79,065 మంది లబ్ధి దారులకు రూ. 590.91 కోట్లను అమరావతి నుండి వారి ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో జమచేశారు. అనకాపల్లి నుండి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి డి ఆర్ ఓ పి వెంకటరమణ, డి ఎల్ డి ఓ మంజులవాని సంబంధిత అధికారులు, లబ్ధిదారులతో కలిసి మంగళవారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొరపాటున ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారు పథకం లబ్ధి అందించిన నెలలోపు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే, వాటిని వెరిఫై చేయించి ఏ ఒక్కరికీ లబ్ధి అందకుండా ఉండకూడదని అర్హులైన వారికి డిసెంబర్ నుండి మే వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిని జూన్ నెలలో, జూన్ నుండి నవంబర్ వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిని డిసెంబర్ నెలలో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు డిస్ప్లే చేయడం ద్వారా సోషల్ ఆడిట్ నిర్వహించి, పారదర్శకతతో లంచాలు లేకుండా, కుల, మత, వర్గ, పార్టీల వివక్షకు తావు లేకుండా అర్హులందరికీ నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పథకాల లబ్ధి ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి, నిర్దిష్ట సమయంలోనే ఠంచన్‌గా లబ్ధి పంపిణీ చేస్తోందన్నారు.

వివిధ పథకాల క్రింద నేడు జిల్లాలో లబ్ధి పొందిన వారి వివరాలు.వైయస్సార్ ఈబీసీ నేస్తంలో నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 12, పొందిన లబ్ధి రూ. 1.80 లక్షలు.

జగనన్న చేదోడు నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 14, పొందిన లబ్ధి రూ. 1.40 లక్షలు.

వైయస్సార్ మత్స్యకార భరోసా నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 269, పొందిన లబ్ధి రూ. 26.90లక్షలు.జగనన్న విద్యాదీవెన నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 601, పొందిన లబ్ధి రూ. 55.20 లక్షలు.జగనన్న వసతి దీవెన నేడు లబ్ధి



అందుకున్న వారి సంఖ్య 601, పొందిన లబ్ధి రూ. 55.20 లక్షలు.జగనన్న అమ్మ ఒడి నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 886, పొందిన లబ్ధి రూ. 1.15 కోట్లు.వైయస్సార్ కాపు నేస్తంలో నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 729, పొందిన లబ్ధి రూ. 1.09 కోట్లువైయస్సార్ వాహనమిత్ర నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 361, పొందిన లబ్ధి రూ. 36.10 లక్షలు.వైయస్సార్ చేయూత నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 1274, పొందిన లబ్ధి రూ. 2.38 కోట్లు.వైయస్సార్ నేతన్న నేస్తంలో నేడు లబ్ధి అందుకున్న వారి సంఖ్య 7, పొందిన లబ్ధి రూ. 1.68 లక్షలు. జిల్లాలో మొత్తం నేడు సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న వారి సంఖ్య 8353, పొందిన లబ్ధి రూ. 11.89 కోట్లు.

అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ మెగా చెక్కులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఆలయ అభివృద్ధి" ప్రాజెక్టు ప్రారంభించిన రాష్ట్రపతి

**విజయవాడ, (పీఐబీ):** ప్రాజెక్టు అమలు లో భాగంగా యాంఫీథియేటర్ నిర్మాణం, దీపాలంకరణ , సౌండ్ అండ్ లైట్ షో, డిజిటల్ ఇంటర్వెన్షన్స్, పర్యాటక వసతుల నిర్మాణం ,వాహనాలు నిలిపే స్థలాల ఏర్పాటు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్డి ప్రాంగణాలు, సావనీర్ షాపులు, ఆహార సౌలభ్యాలు , ఏటిఎం-బ్యాంకులు వంటివి ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీశైలం ఆలయాన్ని ప్రపంచ స్థాయి పుణ్యక్షేత్రంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

'తీర్థయాత్ర పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక, వారసత్వ వృద్ధి పై జాతీయ మిషన్' (%ూ=ూూనూణ%) భారత ప్రభుత్వంచే పూర్తి ఆర్థిక సహాయంతో అమలయ్యే కేంద్ర రంగ పథకం.

భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలులోని శ్రీశైలం దేవాలయ సముదాయంలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం ఆలయ అభివృద్ధి" పథకం ప్రారంభించారు. 'ప్రసాద్' పథకం కింద మంజూరు, అమలు అయిన - 'నేషనల్ మిషన్ ఆన్ పిలిగ్రిమేజ్ రివైవల్ అండ్ స్పిరిట్యువల్ గ్రోత్ డ్రైవ్', -ప్రసాద్ గా వ్యవహరించే జాతీయ పథకం.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలం ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రసాద్ పథకం కింద శ్రీశైలం ఆలయ అభివృద్ధి ప్రాజెక్టు -పర్యాటక సౌకర్య కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపాద్ వై. నాయక్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ కొట్టు సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్. కె. రోజా, ఆర్థిక, ప్రణాళిక, శాసనసభా వ్యవహారాల మంత్రి, బుగ్గన రాజేంద్రనాథ్, కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి అరవింద్ సింగ్, ఇతర ముఖ్య ప్రముఖులు హాజరయ్యారు.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం ఆలయ అభివృద్ధి" ప్రాజెక్ట్ వ్యయం రూ. 43.08 కోట్లు. ఈ ప్రాజెక్టు కు 100% భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ నిధులు సమకూరుస్తుంది. ప్రాజెక్టు అమలు చేస్తున్న భాగాలలో యాంఫీథియేటర్ నిర్మాణం, దీపాలంకరణ , సౌండ్ అండ్ లైట్ షో, డిజిటల్ ఇంటర్వెన్షన్స్, పర్యాటక వసతులు , పార్కింగ్ ఏరియా, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్డి ప్రాంగణాలు, సావనీర్ షాపులు, ఆహార సౌలభ్యాలు , ఏటిఎం-బ్యాంకింగ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయి. సందర్శకులకు అత్యాధునిక సౌకర్యాలను అందించడం ద్వారా శ్రీశైలం ఆలయాన్ని ప్రపంచ స్థాయి తీర్థయాత్ర పర్యాటక ప్రాంతంగా మార్చడం ఈ ప్రయత్నం లక్ష్యం.

గౌరవనీయులైన భారత రాష్ట్రపతి, శ్రీమతి ద్రౌపది ముర్ము, గౌరవనీయులైన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం ఆలయంలో పర్యాటక సౌకర్యాల కేంద్రాన్ని ప్రారంభించారు.

'తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మికం, వారసత్వ వృద్ధిపై జాతీయ మిషన్' అనేది భారత ప్రభుత్వ పూర్తి ఆర్థిక సహాయంతో అమలయ్యే కేంద్ర రంగ పథకం. ఉపాధి కల్పన, ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యక్ష, గుణాత్మక ప్రభావం కోసం తీర్థయాత్రలు,వారసత్వ పర్యాటక గమ్యస్థానాలను ఉపయోగించుకునేందుకు కేంద్రీకృత సమగ్ర మౌలిక సదుపాయాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని 2014-15 సంవత్సరంలో ప్రధానమంత్రి నేతృత్వంలోని పర్యాటక మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది.

శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయం శివ పార్వతుల పూజా కైంకర్యాల నిమిత్తం భారతదేశంలో శైవమతావలంబనకు , శక్తి ఆరాధనకూ రెంటికీ ప్రధానమైన ఒకేఒక ఆలయం. ఇక్కడి ప్రధాన దైవం బ్రహ్మరాంబ మల్లికార్జున స్వామివారు లింగాకారంలో సహజ రాతి నిర్మితంగా విలసిల్లుతున్నారు, ఈ ఆలయం శివుని 12 జ్యోతిర్లింగాలలో ఒకటిగా, పార్వతి దేవి శక్తి పీఠాలలో ఒకటిగా పరిగణిస్తారు. భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలు, 18 మహా శక్తి పీఠాలలో ఒకటిగా ఉండటమే కాకుండా, ఈ ఆలయాన్ని 'పాదల పెట్ర' స్థలాలలో ఒకటిగా వర్గీకరించారు. మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవి విగ్రహం 'స్వయంభూ' లేదా వెలసిన దైవం గా భావిస్తారు ఒకే ప్రదేశంలో జ్యోతిర్లింగం, మహాశక్తిల అపురూప కలయికగా ఈ క్షేత్రం విశేషమైనది.

# కేసీసీ రుణాల మంజూరును వేగవంతం చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల మేరకు కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ), విద్యా రుణాలు, టిడ్కో తదితర ముఖ్యమైన రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ వంగా గీత బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో లీడ్ జిల్లా కార్యాలయం అధ్వర్యంలో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లా సలహా కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశాలు జరిగాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్.. బ్యాంకర్లకు మార్గనిర్దేశం చేశారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, విద్య, ఇతర ప్రాధాన్య రంగాలకు రుణాల మంజూరు, ఏపీ టిడ్కో రుణాలు తదితరాలపై చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వివిధ రుణాలకు సంబంధించి ముఖ్యంగా కేసీసీ (పశుసంవర్ధక, మత్స్య) రుణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కేవో మల్లవరం, దుర్గాడలో బ్యాంకింగ్ సేవలకు సంబంధించిన బీసీ పాయింట్లను త్వరితగతిన ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. ఏపీ టిడ్కోకు సంబంధించి 5,064 మందికి రుణాలు మంజూరు లక్ష్యం కాగా.. ఇప్పటి వరకు 3,274 మందికి రుణాలు మంజూరయ్యాయని.. మిగిలిన దరఖాస్తులను కూడా వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీ సూచించారు.

**ప్రాధాన్య కార్యక్రమాలకు రుణ మంజూరును వేగవంతం చేయాలి: కలెక్టర్ డా. కృతికా శుక్లా**

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ పేదల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేసేందుకు బ్యాంకులు ప్రణాళికాయుత భాగస్వామ్యంతో కృషిచేయాలన్నారు. రైతులు రబీకి సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఆర్‌బీకేలలో బిజినెస్ కరస్పాండెంట్లు నిర్దేశ సమయంలో అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్థిక సమ్మిళిత (ఎఫ్ఐ) శిబిరాల్లో స్వీకరించిన ముఖ్యంగా కేసీసీ (పశు సంవర్థక, మత్స్య), టిడ్కో, వ్యవసాయ, విద్య తదితర రుణాలకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన వంటి పథకాలపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నాబార్డ్ వెలువరించిన వార్షిక రుణ ప్రణాళికను ఎంపీ వంగా గీత, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆవిష్కరించారు. కాకినాడ జిల్లాకు సంబంధించి వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి దాదాపు రూ.

11,555 కోట్ల వరకు రుణ అవకాశాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు కన్వీనర్ కేఎస్‌వీ చిన్నారావు, ఎల్‌డీవో పీపీ పూర్ణిమ, ఎల్‌డీఎం సీహెచ్ఎస్‌వీ ప్రసాద్, నాబార్డు డీడీఎం డా. వై.సోమునాయుడు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయ్‌కుమార్, ఉద్యాన అధికారి బీవీ రమణ, పశు సంవర్థక శాఖ అధికారి డా. సూర్యప్రకాష్, మత్స్య శాఖ అధికారి పీవీ సత్యనారాయణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

# దివ్యాంగ మహిళకు కొత్త జీవితాన్ని అందించిన కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కిర్లంపూడి మండలం, గెద్దనాపల్లి గ్రామానికి చెందిన 48 సంవత్సరాల నిరుపేద దివ్యాంగురాలు గౌరి వెంకటరమణ మంగళవారం కలెక్టరేటుకు వచ్చి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ ఎంపీ వంగా గీతను కలిసి, కాళ్లు పనిచేయని కారణంగా, ఏ ఆధారం లేని తాను పడుతున్న కష్టాలను విన్నవించింది. ఏదో ఒక పని చేసుకుని, వృద్ధురాలైన తల్లిని పోషించుకుంటానని, అందుకు తనకు మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని అభ్యర్థించింది. ఆమె దీనస్థితికి చలించిన జిల్లా కలెక్టర్.. ఉమా మనోవికాస కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం, కాకినాడ ద్వారా మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేయాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీకి సూచించారు. ఈ మేరకు ఉమామనోవికాసం కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఎస్.పి.రెడ్డి ఆమెకు మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. తనకు ట్రైసైకిల్ ఇప్పించి జీవితంలో కొత్త వెలుగులు నింపిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు దివ్యాంగ మహిళ గౌరి వెంకట రమణ ఆనంద అశ్రు నయనాలతో ధన్యవాదాలు తెలియజేసింది.

# జివిఎంసి మేయర్ 2023 నూతన సంవత్సర ప్రగతి నివేదిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2023 కు ఆహ్వానం పలుకుతున్న సందర్భంగా మీ అందరికీ ముందస్తు హృదయపూర్వక నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయర్ గా నేను పదవిని చేపట్టిన నాటి నుండి నాతో పాటు 97 వార్డు కార్పొరేటర్లతో కలిసి విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ నగర ప్రజలకు కావలసిన మౌళిక సదుపాయాలు కల్పించడం, సంక్షేమ కార్యక్రమాలను అందించడం జరుగుచున్నదని తెలియజేస్తున్నాను. 2022 సంవత్సరంలో సాధించిన ప్రగతిని, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2023లో మరింత నూతనోత్సాహంతో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు సమిష్టిగా కృషి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుచున్నవని తెలియపరుచుచున్నాము.

విశాఖ నగరంలో మంచి పర్యావరణం, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు కల్పించడంలో జివిఎంసి నిత్యం కృషి చేస్తూనే ఉంది. ఆ దిశగా జూన్ 5వ తేదీ నుండి "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా విశాఖ నగరంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్" వస్తువులను జివిఎంసి నిషేధించింది. ఈ విషయమై, విశాఖ నగరంలో ప్రజలు వస్త్ర సంచులను వినియోగించడం, ప్రతి ఇంటిలో ఎరువులు తయారు చేసుకోవడంపై జివిఎంసి చేపట్టిన అవగాహన కార్యక్రమాలపై నేరుగా మన "భారత ప్రధాని" ప్రశంసలను విశాఖపట్నం అందుకోవటం విశాఖ నగర ప్రజలకు గర్వకారణం అని తెలియజేస్తున్నాము. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణ హితపరమైన వస్తువులు నగరంలో విరివిగా లభించేటట్లు, వాటిని ప్రజల వినియోగం కొరకు ఆగస్టు 13 నుండి 15వ తేదీ వరకు "ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళా" ను జివిఎంసి నిర్వహించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో, జివిఎంసి, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంతో ప్రతి నెల మొదటి ఆదివారం నాడు సాగర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాలు చేపట్టడం జరిగినవి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమెరికాకు చెందిన "పార్లే ఫర్ ది ఓషన్" అనే సంస్థ భాగస్వామ్యంతో విశాఖ నగరంలో ఆగస్టు-26వ తేదీన 28 కిలోమీటర్ల సముద్ర తీరంలో 45 ప్రదేశాల నందు 22 వేలకు పైగా నగర ప్రజలు పాల్గొని 74 టన్నుల పైగా వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాన్ని జివిఎంసి నిర్వహించిందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్" ను జివిఎంసి దక్కించుకుంది. విశాఖ నగరంలో "రేంజర్ ఫోర్స్" అనే ఎన్జీవో సంస్థ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యొక్క రెండు లక్షల విద్యార్థినీ విద్యార్థులుతో BIG PROMISE పేరిట "సింగిల్ యూజ్ ప్లాస్టిక్" వస్తువులను విడనాడాలని వారి వారి తల్లిదండ్రులకు లేఖలు వ్రాసి పంపించడం ద్వారా మరొక "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్" ను జివిఎంసి దక్కించుకుందని తెలియపరుచుచున్నాను. స్వచ్ఛ సర్వేక్షన్-2022 నగరాల పోటీలలో విశాఖ నగరానికి దేశంలోనే అతి పెద్ద "నాలుగవ" పరిశుభ్ర నగరంగా, గార్బేజ్ ఫ్రీ సిటీ నందు "5 స్టార్" స్థాయిని, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా ODF వాటర్ ప్లస్ ధ్రువీకరణను, "ఇండియన్ స్వచ్ఛతా లీగ్" క్యాంపెయిన్ లో "టాప్ ఇంపాక్ట్ క్రియేటర్" గా జివిఎంసి అవార్డులను పొంది విశాఖ నగరం గుర్తింపును మరింత సాధించిందని తెలియజేస్తున్నాను.

విశాఖ నగరంలో వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించుటకు, ఇంధనాన్ని పొదుపు చేయుటకు నగరంలో ప్రతి ఒక్కరూ ప్రతి సోమవారం ప్రజా రవాణాను ఉపయోగించాలనే నిర్ణయాన్ని ఆచరిస్తూ, మేయరుగా నేను, జివిఎంసి యంత్రాంగం అంతా కూడా ప్రజా రవాణానే ఉపయోగిస్తున్నారని తెలియపరుస్తూ నగర ప్రజలందరూ కూడా ప్రజా రవాణాన్ని వారంలో ప్రతి సోమవారం ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

జివిఎంసి నగర అభివృద్ధిలో భాగంగా 2022-23 సంవత్సరమునకు సంబంధించి యాభై తొమ్మిది కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో 428 పనులు చేపట్టుగా 235 పనులను ఇరవై మూడు కోట్ల ఇరవై ఏడు లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేయడం జరిగినది. అందులో 55 రోడ్ల పనులను చేపట్టి 6.97 కిలోమీటర్ తారు రోడ్డు 5.93 కిలోమీటర్ల సిసి రోడ్లు వేయడం జరిగినది. ఏడు కోట్ల 28 లక్షల రూపాయల వ్యయంతో 47 కాలువల పనులను, 0.58 కిలోమీటర్ వరదనీటి కాలువలను, 11.12 కిలోమీటర్ల మురుగునీటి కాలువలను నిర్మించడం జరిగినది. రెండు కోట్ల పది లక్షల రూపాయల వ్యయంతో 19 పనులకు గాను 17 భవనములు, 2 సామాజిక భవనములు పనులు చేపట్టడమైనది. ఆరు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో 114 ఇతర అభివృద్ధి పనులు చేపట్టగా మిగిలిన 119 పనులు పురోగతిలో ఉన్నవి.

వార్డు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 98 వార్డులకు 148 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో 939 పనులు చేపట్టగా 279 పనులు పూర్తయినవి. అందులో 28 కోట్ల 24 లక్షల రూపాయల వ్యయంతో 162 పనులను చేపట్టి 27.376 కిలోమీటర్ల తారు రోడ్డు, 17.093 కిలోమీటర్ల సిమెంట్ రోడ్డు వేయడం జరిగినది. 13 కోట్ల 29 లక్షల రూపాయల వ్యయంతో 106 పనులను చేపట్టి 1.196 కిలోమీటర్లు వరదనీటి కాలువలను 28.954 కిలోమీటర్ల వరదనీటి కాలువలను వేయడం జరిగినది. 8 లక్షల రూపాయల వ్యయంతో ఒక సామాజిక భవనము, 20 లక్షల రూపాయల వ్యయంతో ఒక స్మశాన వాటిక పని చేపట్టడం జరిగినది. 83 లక్షల రూపాయల వ్యయంతో తొమ్మిది ఇతర పనులు చేపట్టగా, మిగిలిన వాటిలో 277 పనులు టెండర్ దశలో ఉండగా 230 పనులు ప్రారంభించవలసి ఉన్నది. 153 పనులు పురోగతిలో ఉన్నవి.

నాడు-నేడు(పాఠశాలలు): ప్రభుత్వం నిర్దేశించిన నాడు-నేడు కార్యక్రమంలో మొదట దశగా 59 పాఠశాలలు. 20 కోట్ల 77 లక్షల రూపాయల వ్యయంతో అన్ని పనులు పూర్తయినవి. రెండవ దశలో 34 కోట్ల 79 లక్షల రూపాయల వ్యయంతో 87 పాఠశాలలను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు చేయడమైనది. ప్రస్తుతం ఆ పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నవి.

వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: జివిఎంసి పరిధిలో 32 కోట్ల 97 లక్షల రూపాయల వ్యయంతో 42 వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టగా, అందులో 36 ఆరోగ్య కేంద్రాల పనులు పూర్తయినవి వాటిలో 29 ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి వారికి అప్పగించడమైనది. ఐదు ఆరోగ్య కేంద్రాలకు వివిధ దశలో పనులు జరుగుచున్నవి. ఒక ఆరోగ్య కేంద్రం గాను స్థల వివాదంలో ఉన్నది. త్వరితగతిలో పని మొదలు పెట్టడం జరుగును. 8 కోట్ల 54 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం పనులు చేపట్టగా 7026 పాట్ హోల్స్ రిపేరు చేయుటకు, 66 పనులు పూర్తయినవి. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడప గడపకు మన ప్రభుత్వం". కార్యక్రమంలో భాగంగా 367 పనులకు గాను 29 లక్షల 64 లక్షల రూపాయల అంచనాలను తయారు చేయడమైనది. అందులో 66 పనులు పూర్తికాగా 172 పనులు పురోగతిలో ఉన్నవి. 46 పనులు మొదలు పెట్టవలసి ఉండగా, మిగిలిన 83 పనులు టెండర్లు, టెక్నికల్ ఆమోదం ప్రక్రియలో ఉన్నవి.

14వ ఆర్థిక సంఘం నిధులతో 21 కోట్ల 31 లక్షల రూపాయల వ్యయంతో ఎనిమిది పనులు చేపట్టగా, వీటిలో నాలుగు పనులు పూర్తయ్యి, నాలుగు పనులు పురోగతిలో ఉన్నవి. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన 146 కోట్ల రూపాయల వ్యయంతో 16 పనులు చేపట్టగా వాటిలో మూడు పనులు పూర్తయ్యి, ఏడు పనులు పురోగతిలో ఉన్నవి. మూడు పనులు టెండర్ దశలో ఉండగా, మూడు పనులు ఇతర శాఖలకు చెందినవి.

స్మార్ట్ సిటీ నిధులతో రెండు ప్యాకేజీలలో తొమ్మిది వందల నలభై రెండు కోట్ల రూపాయలతో పెందుర్తి మరియు గాజువాక ఏరియా నందు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసి, అందు శుద్ధి చేయబడి నీటిని పారిశ్రామిక అవసరాలకు వినియోగించు పనులు పురోగతిలో ఉన్నవి. ప్యాకేజీ -1 లో 4 వందల 12 కోట్ల రూపాయలతో పెందుర్తి ఏరియాలో ఇప్పటికి 89 శాతం పనులు పూర్తయినవి. ప్యాకేజీ 2 లో అయిదు వందల ముప్పై కోట్ల రూపాయలతో గాజువాక మల్కాపురం ఏరియాలో ఇప్పటికి 43 శాతం పనులు పూర్తయినవి. 67 కోట్ల 68 లక్షల రూపాయల వ్యయంతో జాలారిపేట ఏడిపి ఏరియా నందు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు, ఎస్టిపిల ఆధునీకరణకు పనులు చేపట్టబడి, ఇప్పటికి 71 శాతం పనులు పూర్తయినవి. అమృత్ (యుజిడి) పథకంలో 33 కోట్ల 31 లక్షల రూపాయల వ్యయంతో హౌస్ సర్వీసింగ్ కనెక్షన్లు వేయు పనులు జరుగుచున్నవి. మొత్తం 27,841 కనెక్షన్లు కాగా, అందులో 21 వేల కనెక్షన్లు పూర్తయినవి. 9 కోట్ల 68 లక్షల రూపాయల వ్యయంతో విమాన నగర్ వెంకటాపురం ఏరియాలో హౌస్ సర్వీస్ కనెక్షన్లు వేయి పనులు జరుగుచున్నవి మొత్తం 7,800 కనెక్షన్లకు గాను 7200 కనెక్షన్లు పూర్తయినవి.

**ఆర్థిక విభాగం:** జివిఎంసి ఆర్థిక పరిపుష్టికి తగు చర్యలు నిరంతరం చేపడుతున్నాము 2021 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 20 ,2021 వరకు 197 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు చేయడమైనది. 2022 ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు 264 కోట్ల 26 లక్షల రూపాయలు ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగినది. ఆర్థిక సంవత్సరంలో 67 కోట్ల రూపాయలు అదనంగా వసూలు అయినవి. ప్రభుత్వం కల్పించిన "ఎర్లీ బర్డ్ ఆఫర్" ప్రొవిజన్ కింద ఆస్తి పన్నులు 5 శాతం రాయితీని ఎక్కువమంది నగర ప్రజలు వినియోగించుకోగా ఒక్క ఏప్రిల్ మాసంలోనే 111 కోట్ల 61 లక్షల రూపాయలు ఆస్తి పన్ను రూపేణా జివిఎంసి కి ఆదాయం చేకూరింది. 2022-23 సంవత్సరమునకు గాను 450 కోట్ల రూపాయలు ఆస్తిపన్ను వసూలు లక్ష్యంగా నిర్దేశించుకుని జివిఎంసి పన్నులు వసూళ్లకు రెవెన్యూ సిబ్బంది కి దిశా నిర్దేశం చేయడం జరిగినది. భవన యజమానులు అందరూ సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరుచున్నాను.

**పట్టణ ప్రణాళిక విభాగం:** పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా నగర ప్రజలు భవనాల నిర్మాణం కొరకు వాణిజ్య సముదాయాలు నిర్మాణం కొరకు ఆన్లైన్లో 6755 ప్లాన్లు మంజూరుకు దరఖాస్తులు సమర్పించగా అందులో 5025 ప్లాన్లు మంజూరు కాగా, 26 ప్లాన్లు తిరస్కరించడమైనది. 1704 అప్లికేషన్లు వివిధ దశలలో పెండింగులో ఉన్నవి. తద్వారా జివిఎంసి కి 208 కోట్ల 74 లక్షల 19 వేల రూపయలు ఆదాయం సమకూరినది. అన్ని జోన్లలో 655.65 కిలోమీటర్లు మేరకు 286 మాస్టర్ ప్లాన్ రోడ్లు ప్రతిపాదించగా అందులో మొత్తం 223 రోడ్ డెవలప్మెంట్ ప్లాన్లు సిద్ధం చేయగా 51 రోడ్ డెవలప్మెంట్ ప్లాన్లు ఆమోదించడమైనది. 12 ఆర్డిపీలు పురోగతిలో ఉన్నవి. నగరంలో 31 ప్రదేశాలను వివిధ కేటగిరీల కింద పార్కింగ్ స్థలాలుగా గుర్తించగా, అందులో జోన్ 3 నందు 18, జోన్ 4 నందు 13 పార్కింగ్ స్థలాలను గుర్తించడమైనది. 27.2 కిలోమీటర్ల మేరకు బీచ్ కారిడారులను పోర్ట్ కంటైనర్ టెర్మినల్ నుండి కైలాసగిరి వరకు, కైలాసగిరి నుండి జోడుగుళ్ల పాలెం వరకు జోడుగుళ్లపాలెం నుండి ఎస్వీఎస్ జంక్షన్ భీమిలి వరకు జివిఎంసి ప్రణాళికలు సిద్ధం చేయడమైనది.

విద్యా విభాగం ద్వారా జివిఎంసి ఎన్ఎంసి ఉన్నత పాఠశాల మరియు మల్కాపురం ఉన్నత పాఠశాలను బాలికల జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడమైనది. జివిఎంసి పాఠశాలలో స్మార్ట్ సిటీ నిధుల ద్వారా 40 పాఠశాలలకు మౌళిక వసతులు కల్పించుటకు ప్రస్తుతం కార్యాచరణ జరుగుచున్నది.

ఐటీ విభాగం ద్వారా పలు సాంకేతిక కార్యక్రమాలు వార్డు కార్యదర్శిలకు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తూ పనులను త్వరితగతిన జరిగేందుకు జివిఎంసి ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుంది.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పరికరాలను పోలీసులకు అందజేసిన ఎస్పీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 8 లక్షల విలువగల ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వినియోగించే పరికరాలను ట్రాఫిక్ పోలీసులకు అందజేసిన కాకినాడ జిల్లా ఎస్.పి. ఎం. రవీంద్రనాథ్ బాబు, IPS.

కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్, లోహియా ఎడిబుల్ ఆయిల్స్, అపోలో హాస్పిటల్స్, కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆర్థిక సహకారంతో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి, రహదారి భద్రతకు వినియోగించే ట్రాఫిక్ సామాగ్రి 1) కోన్లు (బిగ్ & స్మాల్), 2) స్టాపర్లు, 3) క్యూలైన్ మేనేజర్లు, 4) రోడ్డు డివైడర్లు, 5) ఇంటర్ కనెక్టెడ్ పి.వి.సి. బారియర్లు (రెడ్ & వైట్) ను కొనుగోలు చేయడం జరిగింది.

ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో దాతలు కాకినాడ జిల్లా పోలీస్ వారికి బహూకరించిన ఈ ట్రాఫిక్ సామాగ్రిని కాకినాడ ట్రాఫిక్ పోలీసులకు జిల్లా ఎస్.పి. అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దాతల ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన సామాగ్రిని వినియోగించుకుని రోడ్డు ప్రమాదాలను నివారించి, రహదారి భద్రతను కాపాడాలని, పట్టణంలో ప్రజలకు ఏ విధమైన ట్రాఫిక్ సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించడం జరిగింది.

ట్రాఫిక్ సామాగ్రి సమకూర్చిన దాతలు 1) వి.రాఘవులు, చైర్మన్, కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్, కాకినాడ, 2) శంకర్ శాస్త్రి, జనరల్ మేనేజర్, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3) ఐ. వి. రమణ, ఏ.వో. , అపోలో హాస్పిటల్స్, కాకినాడ, 4) ఎన్.ఎస్. రాజు, ప్రెసిడెంట్, కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ లను జిల్లా ఎస్.పి., గారు వారి దాతృత్వంను అభినందించి, పోలీసు శాఖ తరుపున సత్కరించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి.తో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) పి. శ్రీనివాస్, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. వీరభద్ర రెడ్డి, కాకినాడ మాజీ మేయర్ సుంకర లక్ష్మి ప్రసన్న సాగర్, కుడా చైర్ పర్సన్ ఆర్. చంద్రకళ దీప్తి, ట్రాఫిక్ డి.ఎస్.పి. ఎం. వెంకటేశ్వరరావు, ఎస్.బి. డి.ఎస్.పి ఎం. అంబికా ప్రసాద్, ట్రాఫిక్ సి.ఐ. డి. చైతన్య కృష్ణ, మరియు ట్రాఫిక్ ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## థెరిసమ్మ మృతికి సంతాపం తెలిపిన రాష్ట్ర టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం లో రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ రాష్ట్ర మునిసిపల్ పట్టణా అభివృద్ధి శాఖ మాత్యులు వారి తల్లి థెరిసమ్మ మృతికి వారి చిత్ర పటానికి పూల దండ వేసి శ్రద్ధాంజలి ఘటించడమైనది . మంత్రికి కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలపడమైనది . అంతకుముందు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి యర్రగొండపాలెం వీచేసి వారి తల్లి చిత్రపటానికి శ్రాద్ధాంజలి తెలిపి కుటుంబ నికి సంతాపం తెలిపినందున వారికీ కృతతలు తెలిపారు పై కార్యక్రమం లో సూపెరింటెండింగ్ ఇంజనీర్ కోటేశ్వరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రావు మునిసిపల్ మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడటంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి బీవీ రమణ కోరారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ అధ్యక్షతన డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ డీఎస్పీ మురళీకృష్ణా రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ అప్పారావుతో పాటు జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం, డా. మోకా పవన్ కుమార్, బండి వీరలింగేశ్వరరావు, పిల్లి జ్యోతి, డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు, వివిధ మండలాల తహసీల్దార్లు హాజరయ్యారు. తొలుత కాకినాడ డివిజన్ లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులు, వాటి పురోగతి, బాధితులకు సహాయం పంపిణీ, ఉపాధి కల్పన, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా ఆర్‌డీవో బీవీ రమణ మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా కమిటీ నూతన సభ్యులతో డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సమావేశం నిర్వహించినందుకు ఆనందంగా ఉందని కొత్తగా నియమితులైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసులకు సంబంధించి పెండింగ్ లో కేసులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన బాధితులకు సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాకినాడ డివిజన్ పరిధిలో ఉన్న మండల రెవెన్యూ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ఏటువంటి జాప్యం లేకుండా ఆయా మండల తహసీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి నెల 30వ తేదీన మండల స్థాయిలో సివిల్ రైట్స్ డే సమావేశం సక్రమంగా నిర్వహించేందుకు కృషిచేయాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ బి.అప్పారావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసుల్లో బాధితుల పక్షాన నిలిచి వారికి భరోసా కల్పించే విధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్ కాపీలను ఆర్డీవో కార్యాలయానికి, ఆయా తహసీల్దార్ల కార్యాలయాలకు వెంటనే పంపిస్తున్నామన్నారు. బాధితులకు వెంటనే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించే విధంగా మండలస్థాయిలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కాకినాడ డీఎస్‌పీ కె.మురళీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు సాపె సుధాకర్, మళిగిరి రాంబాబు, బొనగిరి బలబద్రరావు, సిద్ధమటపు రాజు.... పాటు ఎన్‌జీవో సంస్థల నుంచి హాజరయ్యారు. డివిజన్ పరిధిలోని అధికార యంత్రాంగంతో కలిసి పనిచేస్తూ ఎస్‌సీ, ఎస్‌టీల సంక్షేమానికి, భద్రతకు భరోసా కల్పించేలా పనిచేస్తామన్నారు. సమావేశంలో కాకినాడ రూరల్, కరప, పెదపూడి, పిఠాపురం, కాజులూరు, సామర్లకోట, తాళ్లరేవు, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండల తహసీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెన్షన్ల తొలగింపుపై జగన్ క్లారిటీ

ఏపీలో భారీ ఎత్తున పింఛన్లు తొలగిస్తున్నారంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో పింఛన్ల లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి నోటీసులు కూడా వెళ్తుండటంతో ఈ వ్యవహారంపై విపక్షాలు రచ్చ రచ్చ చేస్తున్నాయి. దీంతో ప్రభుత్వం కూడా ఆత్మరక్షణలో పడింది. ఈ వ్యవహారంపై సీఎం జగన్ ఇవాళ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ఏ కారణంతో అయినా అందని వారికి అందించే కార్యక్రమం ప్రారంభించిన జగన్.. ఇవాళ దీనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. నోటీసుల వెనుక కారణాల్ని కూడా వెల్లడించారు.

ఏపీలో పింఛన్ల కోత ఏపీలో గత వారం రోజులుగా సామాజిక పింఛన్లు అందుకుంటున్న వేల మందికి నోటీసులు వెళ్లాయి. మీరు పింఛన్లకు అర్హులా కాదా అన్నది నిరూపించుకోవాలన్నది దాని సారాంశం. దీంతో ప్రభుత్వం వీళ్లందరికీ పింఛన్లు తొలగించబోతోందని, అందుకే నోటీసులు జారీ చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇదే అంశంపై విపక్షాలతో పాటు పలు మీడియా సంస్థలు కూడా కథనాలు ప్రచురిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారం ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిపోయింది. ఇంత భారీ ఎత్తున పింఛన్లను ప్రభుత్వం తొలగిస్తుందా అన్న చర్చ కూడా జరుగుతోంది.

పెన్షన్లపై జగన్ క్లారిటీ రాష్ట్రంలో పెన్షన్ల తొలగింపుపై జరుగుతున్న ప్రచారంపై సీఎం జగన్ ఇవాళ స్పందించారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో సంక్షేమ పథకాలకు అనర్హులుగా మారిన వారికి మరో అవకాశం కల్పిస్తూ వారికి లబ్ధి చేకూర్చే కార్యక్రమాన్ని ఇవాళ ప్రారంభించిన సీఎం జగన్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా పింఛన్ల తొలగింపు అంశం చర్చకు వచ్చింది. దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చిన సీఎం జగన్.. అటు కలెక్టర్లకు కూడా కీలక సూచనలు చేశారు. ఇకపై దీనిపై ఎలాంటి గందరగోళం ఉండొద్దని కలెక్టర్లను జగన్ కోరారు.

రాష్ట్రంలో సామాజిక పింఛన్లు అందుకుంటున్న వేలాది మందికి తాజాగా అధికారులు నోటీసులు జారీ చేస్తున్న వ్యవహారంపై జగన్ స్పందించారు. ఈ నోటీసులు ఎందుకు పంపుతున్నారన్న దానిపై జగన్ వివరణ ఇచ్చారు. ప్రతీ ఆరునెలలకోసారి అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో ఆడిట్ చేయడం జరుగుతోందని, ఇందులో భాగంగానే ఈ నోటీసులు జారీ చేస్తున్నట్లు జగన్ తెలిపారు. దీనికి భయపడాల్సిందేమీ లేదన్నారు. నోటీసులు జారీ చేసి సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు జగన్ వెల్లడించారు.

పింఛన్ల తొలగింపు లేదన్న జగన్ రాష్ట్రంలో పెన్షన్ల తొలగింపుపై జరుగుతున్న ప్రచారంపై జగన్ క్లారిటీ ఇచ్చారు. ఇందులో ఆయన రాష్ట్రంలో



ఏ ఒక్కరికీ పెన్షన్ తీసేయడం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతోంది వెరిఫికేషన్ మాత్రమేనన్నారు. ఆరునెలల కోసం ఆడిట్ జరుగుతుందని, నోటీసులు ఇచ్చినంత మాత్రాన పెన్షన్లు తీసేయరన్నారు. దీంతో నోటీసులు ఇచ్చిన వారందరికీ పింఛన్లు తొలగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారానికి తెరపడినట్లయింది. ఇది కేవలం అనర్హుల్ని గుర్తించి తొలగించే ప్రక్రియ మాత్రమేనని జగన్ క్లారిటీ ఇచ్చారు.

కలెక్టర్లకు జగన్ కీలక సూచన రాష్ట్రం లో పింఛన్ల తొలగింపు పేరుతో జరుగు తున్న ప్రచారంపై జగన్ మండిపడ్డారు. విషపు వ్యవస్థతో యుద్ధం చేస్తున్నామని, ఎల్లో మీడియా సహా ఈ నేతల్ని దేవుడే శిక్షిస్తాడంటూ జగన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు సీఎం జగన్ పలు కీలక సూచనలు చేశారు. ఇందులో ముఖ్యంగా ప్రభుత్వం వైపు నుంచి తప్పుంటే సరిదిద్దుకుందామని, అలా కాకుండా విషప్రచారం చేసే ఉద్దేశంతో వచ్చే వార్తల్ని గట్టిగా తిప్పికొట్టాలని, వాటిపై ప్రెస్ మీట్లు పెట్టి ఎప్పటికప్పుడు వివరణలు ఇచ్చేయాలని సూచించారు.

## కాపులకు రిజర్వేషన్లపై ముద్రగడ లేఖ

తమరికి గతంలో కూడా నా (బలిజ, కాపు, తెలగ, ఒంటరి) జాతి పోగొట్టుకున్న రిజర్వేషన్ విషయమై లేఖ రాసానండి. మరలా వ్రాయడానికి గౌరవ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈడబ్ల్యూఎస్‌పై ఇచ్చిన తీర్పు, రాజ్యసభలో ఎంపీ. జివిఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకి Constitution 103, 105 Amendment Act. 2019 & 2021 అనుసరించి Article 342A(3) ప్రకారం రిజర్వేషను రాష్ట్రంలో అమలుచేసుకోవచ్చు అని సోషల్ జస్టిస్ మంత్రి SUSHRIPRATIMA BHOUMIK 21-12-2022న సమాధానం ఇచ్చారండి. పై విషయాలు పరిశీలించి రిజర్వేషన్ ఇవ్వడానికి దృష్టి పెట్టవలసిందిగా కోరుకుంటున్నానండి.

నేను అడిగింది ఎవరి కోటాలను వాటా పెట్టమని అడగడం లేదండి. అందరూ అనుభవించగా మిగిలిన దానిలోనే ఇప్పించండి.

2019 అసెంబ్లీ ఎన్నికలలో కొద్దిపాటి నియోజకవర్గాలలో తప్ప మిగిలిన అన్నిచోట్ల మా కాపుజాతి వారందరూ మీ గెలుపునకు ఉపయోగపడినారండి. మీరు మా కాపుజాతికి రిజర్వేషను కల్పించి మరొక సారి మా కాపు జాతి మీ విజయానికి ఉపయోగపడేలా చూసుకుంటే బాగుంటుందని అనుకుంటున్నానండి.

తమరు ఎన్నో కులాల వారికి వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు దానం చేస్తూ వారి జీవితాలలో వెలుగు చూస్తావున్నారండి. అలాగే మాకాపు జాతి వారికి అటువంటి వెలుగు చూపించమని కోరుచున్నానండి.

నేను పుట్టిన ఊరి కోసం, నాకు రాజకీయ భిక్ష పెట్టిన ప్రజల కోసం, ఆఖరిగా నేను పుట్టిన కులం కోసం అవకాశం ఉన్నంత వరకు ఇతరులకు నష్టం లేకుండా సహాయపడాలనే తపన తప్ప మిమ్మలను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కాదండి. తలపెట్టిన పని కోసం నిత్యం తాపత్రయపడే వాడిని నేనండి.

కీ॥శే॥ గౌరవ ఎన్.టి.రామారావుని, మీ తండ్రి కీ॥శే॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డిని ప్రజలు దేవుడులాగ భావించారండి. పేద వర్గాలకు మంచి చేసి మీరు కూడా ప్రజలచే ప్రేమించబడడానికి పునాదులు వేసుకోమని కోరుచున్నానండి.

దయచేసి మనస్సు పెట్టి రిజర్వేషను కల్పించుటకు ఆలోచన చేసి మా పేద కాపులకు న్యాయం చేయమని తమరిని కోరుచున్నానండి.

## విద్యార్థులు అంతా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** టిఆర్ఎం పురపాలక ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి ట్యాప్లను ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభం చేసారు.పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల టిఆర్ఎం పురపాలక ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన చేతులు పరిశుభ్రత కొరకు ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా ట్యాప్ ల ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా ప్రారంభం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మెప్మా సంస్థ సహకారంతో పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన చేతులు పరిశుభ్రత చేసుకునేందుకు అవసరమైన మంచి నీటి ట్యాంకు, ట్యాప్లను ప్రారంభించడం జరిగినది అని ఇకనుంచి విద్యార్థులు అంతా చక్కగా ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలానే మళ్ళీ కరోనా వస్తుంది అన్న విషయం మనం సోషియల్ మీడియా మాధ్యమాల్లో చూస్తున్నాము అని కాబట్టి అందరూ కూడా తమ చేతులు శుభ్రం చేసుకోవాలి అని, తప్పకుండా మాస్కులు ధరించాలి, మనిషికి మనిషికి కొంత దూరం ఉండేలా తగు జాగ్రత్తలు పాటించాలి అని మళ్లీ కరోనా ప్రబలకుండా చూసుకోవాలి అని ఎమ్మెల్యే అందరికీ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు బి రుక్మిణీ, ఐ గున్నేశ్వరరావు, కమిషనర్ రానప్పల నాయుడు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మాజీ వైస్ చైర్మన్ బి జయబాబు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభాలో సమతుల్యత పాటించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జనాభాలో సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. పి. సి.పి.ఎన్.డి.టి చట్టం జిల్లా సలహా మండలి సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో మగ, ఆడ పిల్లల వ్యత్యాసం పెరుగుతోందని, ఇది భవిష్యత్తుకు మంచిది కాదని అన్నారు. ఆడ, మగ పిల్లలు ఇద్దరూ సమానమే అని ఆయన అన్నారు. బిడ్డలు జన్మించడంలో తండ్రి పాత్ర కీలకమని దానిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. తండ్రితో ఉండే ఎక్స్, వై క్రోమోజోములు ఆడ, మగ బిడ్డల పుట్టుకను నిర్దేశిస్తాయని ఆయన చెప్పారు. తల్లి పాత్ర నామమాత్రమే అనే అంశాన్ని గమనించాలని ఆయన అన్నారు. స్కానింగ్ కేంద్రాలపై నిఘా, పర్యవేక్షణ పెంచడం జరిగిందని ఆయన చెప్పారు. భామిని, బలిజిపేట, వీరఘట్టం, పాలకొండ తదితర మండలాల్లో బాల బాలికల నిష్పత్తిలో అధిక వ్యత్యాసం ఉందని ఆయన తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే అటువంటి స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. కడుపులో ఉండే శిశువు ఎవరో తెలుసుకోవడం చట్టవ్యతిరేకమైన చర్య అని వివరించారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. లింగ నిర్ధారణ జరిపి వివరాలు తెలపమని కోరిన వారికి,



పరీక్షలు చేసిన వైద్యులకు 3 సంవత్సరాల జైలు శిక్ష ,రూ.50 వేలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం 0-6 సంవత్సరాల బాలికల లింగ నిష్పత్తి పెంచడానికి పి.సి, పి.ఎన్.డి.టి చట్టాన్ని కఠినంగా అమలు చేయుటకు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.లింగ నిర్ధారణ, ఆడ శిశు భృణ హత్యలను నిరోధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. లేబరేటరీ, స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వారి మెడికల్ లైసెన్స్ రద్దు పరచడం జరుగుతుందని వివరించారు. గర్భిణీకి గాని, బంధువులకు గాని చెప్పడం లేదా సైగల ద్వారా వివరాలు తెలిపితే మూడు సంవత్సరాల జైలు శిక్ష, పది వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాలు వెల్లడించిన వైద్యులకు మొదటి తప్పుగా 3 సంవత్సరాల జైలు శిక్ష , రూ.50 వేలు జరిమానా, రెండవసారి తప్పు చేస్తే 5 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానాతో పాటు వైద్యులకు వైద్య ధ్రువీకరణ పత్రం భారత వైద్య మండలి రద్దు చేస్తుందని వివరించారు. 2001లో రాష్ట్రంలో బాలబాలికల లింగ నిష్పత్తి 961 ఉండగా, 2011 నాటికి 943 ఉందన్నారు. లింగ నిర్ధారణ, గర్భస్రావాలు చేయిస్తున్నారని తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబర్‌కు, pcpndt.ap.gov.in వెబ్ సైట్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎ.ఎన్.ఎం, ఆశా కార్యకర్తలు గడప గడపకు వెళ్లి ఆడపిల్ల ప్రాధాన్యతను వివరించాలని సూచించారు.కమిటీ సభ్యులు డా.పి.వి. శేషగిరి రావు మాట్లాడుతూ చట్టం కఠినంగా అమలు చేయాలని సూచించారు. కమిటి సభ్యులు డా. డి. పారి నాయుడు మాట్లాడుతూ సామాజిక కారణాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ప్రాజెక్ట్ అధికారి డా. ధవళ భాస్కరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. టి.జగన్మోహన్, ప్రోగ్రాం అధికారి డా.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో వైయస్సార్ బీమా పథకం అందజేత



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు సచివాలయం -7 జై భీమ్ నగర్ లో నివాసముంటున్న కదిరి మంగ అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో సోమవారం మరణించడం తో వైయస్సార్ బీమా పథకంలో భాగంగా మృతురాలు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయంలో భాగంగా 10 వేల రూపాయలు సచివాలయం సిబ్బంది, వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ చేతుల మీదగా అందించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ గణేష్, వాలంటీర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, వెంకటరెడ్డి,శ్రీను, పోలారావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఎముకలు బలంగా ఉండాలంటే..




ఎముకలు లేని శరీరాన్ని ఊహించలేం. శరీరం నిర్మాణం మొత్తం ఎముకలపై ఆధారపడి ఉంటుంది. ఎముకలే లేకపోతే శరీరం ముద్దలా మారి, కుప్పకూలుతుంది. మనం తేలికగా కదలటానికి, చురుకుగా ఉండటానికి ఎముకలు బలంగా ఉండటం ఎంతైనా అవసరం. లేదంటే అవి తేలికగా అరగటం, చిన్న దెబ్బలకే విరగుతాయి. ఎముకల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే.. తర్వాత పరిణామాలు చవిచూడాల్సి వస్తోంది. ఈ రోజుల్లో, చెడు ఆహారపు అలవాట్లు, నిశ్చల జీవనశైలి, ఒత్తిడి, నిద్రలేమి, వ్యాయామం చేయకపోవడం.. వంటి కారణాల వల్ల ఎముకల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. కొంతమందికి చిన్నవయసులోనే కీళ్ల నొప్పులు, నడుము నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం శరీరంలో కాల్షియం లేకపోవడం. ఆహారంలో తగినంత క్యాల్షియం లేకపోయినా, శరీరం క్యాల్షియంను గ్రహించలేకపోయినా ఎముకలు బలహీనమవుతాయి. ఎముకల ఆరోగ్యంగా, దృఢంగా ఉండటానికి.. రోజుకు కనీసం 1000 mg కాల్షియం తీసుకోవాలని పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ అంజలి ముఖర్జీ అన్నారు. మన శరీరంలో కాల్షియం శోషణకు మెగ్నీషియం, విటమిన్ ఎ, విటమిన్ డి వంటి ఇతర పోషకాలు అవసరమని సూచించారు. మన శరీరంలో కాల్షియం లోపం కారాణంగా రికెట్స్, ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉండాలంటే.. ఎలాంటి ఆహారం

**క్యారెట్, పాలకూర జ్యూస్..** క్యారెట్, పాలకూర జ్యూస్ తరచుగా తీసుకుంటే.. ఎముకలు స్ట్రాంగ్ అవుతాయని పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ అంజలి ముఖర్జీ అన్నారు. మీరూ ఈ జ్యూస్ తయారు చేయడానికి.. 6 క్యారెట్లు, 50 గ్రాముల పాలకూర బ్లెండర్‌లో తీసుకుని నీరు పోసి.. బ్లెండ్ చేయాలి. ఈ జ్యూస్ నుంచి దాదాపు.. 300 మిల్లీగ్రాముల కాల్షియం పొందవచ్చు. ఈ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి.

**పప్పులు..** రోజూ మీ డైట్‌లో.. పప్పు తీసుకుంటే మీ ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి. మీ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. కిడ్నీ బీన్స్, శనగ పప్పు, కందిపప్పు, పెరసర పప్పు ఎక్కువగా తీసుకోవాలి. 100 గ్రాముల పప్పు తీసుకుంటే.. మీకు దాదాపు 200 నుంచి 250 మిల్లీగ్రాముల కాల్షియం పొందవచ్చు.


**నవ్వులు..** మీరు రోజూ రెండు మూడు టీస్పూన్ల నువ్వులు తింటే.. 1400 mg కాల్షియం పొందవచ్చు. నువ్వులను బెల్లంతో కలిపి కూడా తీసుకోవచ్చు. మీ కూరల్లో, పచ్చళ్లలో నవ్వులు వేసుకుని డైట్‌లో చేర్చుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. నువ్వుల్లో రాగి, మెగ్నీషియం, కాల్షియం, ఆరోగ్యకరమైన ఒమేగా-3 కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ప్రొటీన్ కూడా అధికంగా ఉంది. ఈ పోషకాలన్నీ ఎముకల సమస్యలతో బాధపడేవారికి మేలు చేస్తాయి.

**ఆకు కూరలు..** శీతాకాలంలో ఆకుకూరలు ఎక్కుగా దొరుకుతాయి. కాల్షియం లోపాన్ని భర్తీ చేయడానికి పాలకూర, ఆవకూర మీ ఆహారంలో చేర్చుకుంటే మంచిది.

**రాగులు..** రాగులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా చేయడానికి సహాయపడుతుంది. రాగులు పిల్లలకు, వృద్ధులకు మంచి ఆహారం. రాగులు మీ ఆహారంలో తీసుకుంటే.. ఎముకుల గల్లబారడం, ఎముకలు పగుళ్లు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. డైలీ రాగి జావను తాగవచ్చు. ఉదయం టిఫెన్‌గా.. మొలకెత్తిన రాగులను తినవచ్చు. దీంతోపాటు రాగి పిండితో ఇడ్లీలు, దోశలను తయారు చేసుకొని తినవచ్చు.

**ఇవీ తీసుకోండి..** సార్డిన్ ఫిష్, బ్రకోలీ, సోయాబీన్, అంజీర్ పండ్లు, తృణధాన్యాలలో కూడా కాల్షియం పుష్కలంగా లభిస్తుందని పోషకాహార నిపుణురాలు అంజలి అన్నారు.

# లైఫ్‌స్టైల్‌లో కొన్ని మార్పులు చేస్తే తలనొప్పి మాయం



తలనొప్పి.. ఇది అందరినీ వేధించే సమస్యే. ఒత్తిడి ఎక్కువైనా, అలసట కారణంగా, దూర ప్రయణాలు చేస్తున్నా తలనొప్పి పలకరిస్తుంది. చెడు ఆహార అలవాట్లు, బిజీ లైఫ్‌స్టైల్, మానసిక ఆందోళన, ఒత్తిడి తల నొప్పి రావడానికి కొన్ని కారణాలు. మైగ్రేన్ తల నొప్పి, టెన్షన్ తల నొప్పి, సైనస్ తల నొప్పి, క్లస్టర్ తల నొప్పి, అలెర్జీ తల నొప్పి.. ఇలా మొత్తం 200 రకాలకు పైగా తల నొప్పులు ఉన్నాయి. కొంతమంది తలనొప్పిని భరించలేక.. తక్షణ ఉపశమనం కోసం.. ట్యాబ్లెట్స్ వేసుకుంటూ ఉంటారు. ఇది అలవాటుగా మారితే.. ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది ఉంది. తలనొప్పి రావడానికి కారణం తెలుసుకుని వాటికి దూరంగా ఉంటే సగం సమస్య తగ్గినట్లే. మన లైఫ్‌స్టైల్‌లో కొన్ని మార్పుల చేసుకుంటే తలనొప్పి దూరం అవుతుంది.

తలనొప్పి ఎలాంటిందనేది కచ్చితంగా అంచనా వేయడం కష్టమే. వీటిలో కొన్ని ప్రాణాంతకమైన తలనొప్పులూ ఉన్నాయి. వెంటనే తగ్గిపోయే సాధారణ తలనొప్పులు కూడా ఉన్నాయి. తల, మెడ భాగాల్లోని తొమ్మిది సున్నితమైన ప్రాంతాలు, తలలోని రక్త నాళాలు ఒత్తిడికి లోనుకావడం, ఇన్ఫ్లమేషన్ వల్ల తలనొప్పి వస్తుందని వైద్యులు చెబుతారు. అయితే, తరచుగా తలనొప్పి వస్తున్నట్లయితే అస్సలు నిర్లక్ష్యం చేయవద్దు. తప్పకుండా వైద్యులను సంప్రదించాలి. సాధారణంగా వచ్చే తలనొప్పుల నుంచి ఉపశమనం పొందాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి.

**నీళ్లు తాగుతున్నారా..?** అస్తమానం తలనొప్పి వేధిస్తుంటే రోజూ ఎన్ని నీళ్లు తాగుతున్నారో ఒక పరిశీలించండి. డీహైడ్రేషన్ కారణంగానూ తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ఒంట్లో నీరు తగ్గినప్పుడు మెదడు తాత్కాలికంగా కుంచించుకుపోతుంది. దీంతో మెదడు పుర్రె నుంచి కాస్త వెనక్కి జారి, నొప్పికి దారితీస్తుంది. నీళ్లు తాగితే.. యథాస్థితికి వస్తుంది. నొప్పి తగ్గుతుంది.

**భోజనానికి గ్యాప్ ఇస్తున్నారా..?** భోజనానికీ భోజనానికీ మధ్యలో ఎక్కువ గ్యాప్ ఉన్నా తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. మీకు తలనొప్పి వేధిస్తుంటే.. టైమ్‌కు తినే అలవాటు చేసుకోండి. కొందరికి కార్బ్స్, స్వీట్స్ తింటే తల నొప్పి వస్తుంది. వీటిని గమనించి, అవి తినడం మానేయండి.

**సరైన భంగిమలో కూర్చోండి..** సరిగా కూర్చోకపోవటం, నిలబడకపోవటం వల్ల తల, మెడ, దవడలు, భుజాల వెనక కండరాలు ఒత్తిడికి గురవుతాయి. ఎక్కువసేపు ఇలాగే ఉండిపోతే అక్కడి నాడుల మీదా ప్రెజర్ పెరుగుతుంది. దీని కారణంగానూ తలనొప్పి వస్తుంది. అదేపనిగా మెడ వంచి ఫోన్ చూసినా తలనొప్పి వస్తుంది. ఇవి గమనించి సరిచేసుకోండి.

**మెగ్నీషియం లోపం ఉంటే..** మెగ్నీషియం లోపం ఉన్న వారిలో తరచూ మైగ్రెయిన్ తలనొప్పి ఎక్కువగా వస్తుంది. మీ డైట్‌లో ఆకుకూరలు, ఆకుపచ్చ కూరగాయలు, నట్స్, తృణధాన్యాలు, డార్క్ చాక్లెట్ ఎక్కువగా తీసుకోండి.

**వీటికి దూరంగా ఉండండి..** ఛీజ్, బర్గర్లు, మాంసం... వంటి పదార్థాల్లో హిస్టమైన్ ఎక్కువగా ఉంటుంది. ఇవి అధికంగా తీసుకోవడం వల్ల చాలా మందిలో మైగ్రెయిన్ సమస్య వస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మీరు తలనొప్పితో బాధపడుతుంటే.. వీటికి దూరంగా ఉండండి.

**వెంటనే తగ్గాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..**

ఒక గ్లాసు వేడి నీటిలో కొద్దిగా నిమ్మరసం కలుపుకుని తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.


గోరువెచ్చని పాలు తాగితే.. తలనొప్పి తగ్గుతుంది.

మీ ఇంట్లో గంధం పొడర్ ఉంటే. పేస్టులా చేసుకుని తలకు రాసుకోండి.

అల్లాన్ని నమిలినా తలనొప్పి తగ్గుతుంది.

తలనొప్పి ఎక్కువగా ఉంటే.. వెలుగు తక్కువగా ఉండే ప్రాంతంలో లెస్ట్ తీసుకోండి.

# మీ జ్ఞాపకశక్తి పెరగాలా ?



మనలో చాలా మంది చిన్నిచిన్న విషయాలు మర్చిపోతూ ఉంటారు. అసలు విషయం గుర్తు పెట్టుకోవడానికి వీలు లేకుండా కొంతమందికి మతిమరుపు వస్తే ఎన్నో చిక్కులు ఎదురవుతాయి. పిల్లలు చదివిన విషయం మర్చిపోతే.. పెద్దవాళ్లు చేయాల్సిన పనులు గుర్తు లేకపోతే ఎన్నో చిక్కులు ఎదురవుతాయి. . సాంకేతికత పెరిగిన కొద్దీ జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. దగ్గరవారి పుట్టిన రోజు గుర్తించుకోవడానికీ.. చాలా మంది రిమైండర్‌లపై, సోషల్ మీడియా నోటిఫికేషన్‌లపై ఆధారపడుతుంటారు. చిన్నచిన్న విషయాలు మర్చిపోతే.. మీ అలవాటు అల్జీమర్స్, డిమెన్షియా, వంటి తీవ్రమైన వ్యాధులకు లక్షణం కావచ్చు. ఈ నేపథ్యంలో మీ జ్ఞాపకశక్తిని సకాలంలో మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరం.

**రోజూ 7 గంటల నిద్ర అవసరం..** మన జాపకశక్తి పెరగడానికి.. నిద్ర చాలా అవసరం. మన రాత్రి నిద్రపోయే సమయంలో.. న్యూరాన్‌ల మధ్య కనెక్షన్‌లు (సినాప్సెస్ అని పిలుస్తారు) మీకు ఇకపై అవసరం లేని జ్ఞాపకాలను తొలగించడానికి పని చేస్తాయి. రాత్రి సమయంలో సినాప్సెస్ మరుసటి రోజు కొత్త జ్ఞాపకాలను రూపొందించడానికి మనల్ని సిద్ధం చేస్తుంది. పెద్దలు రోజుకు కనీసం పెద్దలకు కనీసం 7-8 గంటల నిద్ర అవసరమని వైద్యులు సిఫర్సు చేస్తున్నారు.

**క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి..** జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి ప్రతిరోజూ వ్యాయమం చేయాలని డా. ప్రియాంక సెహ్రావత్ సూచించారు. వర్కవుట్ కారణంగా.. శరీరంతో పాటు మెదడులో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. వ్యాయామం వల్ల.. మెదడు మెరుగ్గా పనిచేస్తుంది, జాపకశక్తి మెరుగుపడుతుంది.

**రోజూ ఏదొక కొత్త విషయం నేర్చుకోండి..** రోజూ ఏదో కొత్త విషయం నేర్చుకుంటే.. జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. ఇది మీ మీ మనస్సును నిమగ్నం చేయడానికి సహాయపడుతుంది. ఇలా చేస్తే.. మీ మెదడులో కొత్త న్యూరాన్ కనెక్షన్లు ఏర్పడతాయి. ఇది మీ జ్ఞాపకశక్తిని పెంచడానికి పనిచేస్తుంది.

**మల్టీ టాస్క్ చేయవద్దు..** బిజీబిజీ లైఫ్‌స్టైల్ కారణంగా.. మల్టీ టాస్కింగ్ పెరిగిపోయింది. మల్టీ టాస్కింగ్ వ్యక్తులకు డిమాండ్ బాగా పెరుగుతోంది. కానీ, మల్టీ టాస్కింగ్ కారణంగా మెదడు దెబ్బతినే ప్రమాదం ఉంది. మీరు ఒకే సమయంలో రెండు పనులు చేసినప్పుడు, మీ ఏకాగ్రత డివైడ్ అవుతుంది. దీనివల్ల మీ జ్ఞాపకశక్తిపై ప్రభావం పడుతుంది.

**పోషకాహారం తీసుకోండి..** మెదడు సరిగ్గా, ప్రభావవంతంగా పనిచేయడానికి తగిన పోషకాహారం అవసరం. మీ జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి.. ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మీ బ్రెయిన్ యాక్టివ్‌గా పనిచేయడానికి.. వాల్‌నట్‌లు, బ్రోకలీ, పసుపు, డార్క్ చాక్లెట్ , టమాటా, గుడ్లు, తృణధాన్యాలు, ఆకుకూరలు, టమాటా వంటి ఆహార పదార్థాలు మీ డైట్‌లో చేర్చుకోండి.

# పల్లీలు తింటే బరువు పెరుగుతారా..



సాధారణంగా 100 గ్రాముల పల్లీల్లో 567 కేలరీలు, 25 గ్రాముల ప్రొటీన్, 16 గ్రాముల కార్బోహైడ్రేట్స్, 50 గ్రాముల కొవ్వు ఉంటుంది. ఇది కాకుండా పల్లీల్లో ఫైబర్ ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. పల్లీల్లో కచ్చితంగా కొవ్వు శాతం ఉంటుంది. కానీ, మన ఫుడ్ నుండి ఈ పోషక దట్టమైన ఆహార పదార్థాన్ని వదిలేయడానికి ఇది కారణం కాదు.

**బరువు తగ్గడం..** ఈ వివరాలు చూసినట్లుగా వేరుశనగలో అధిక మొత్తంలో ప్రొటీన్ ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సాయపడతుంది. వేరుశనగలో ప్రొటీన్ మొత్తం కేలరీలలో దాదాపు 25 శాతం ఉంటుంది. ఇది మొక్కల ఆధారిత ప్రొటీన్‌కి మంచి మూలం.

నట్స్‌లో ఉండే ఎక్కువ ప్రొటీన్, పీచు పదార్థం మనల్ని ఎక్కువ సమయం నిండుగా ఉండేలా చేస్తుంది. దీని ఫలితంగా మనం తక్కువ భాగాలను తీసుకుంటాం. అందువల్ల వారు ఓ వ్యక్తి బరువుని మెంటెయిన్ చేస్తారు.

సీడ్స్ తినే వారు కొవ్వు ఎక్కువగా ఉన్నవారు కూడా వాటిని తినని వారి కంటే కాలక్రమేణా తక్కువ బరువు పెరుగుతారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా చెబుతున్నారు. అయితే ఏదైనా సరే తీసుకునే క్వాంటిటీని బట్టి ఉంటుంది. తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. ఇవే కాదు మిగతా ఫుడ విషయంలోనూ ఇలా ఉంటుంది.

**జంక్ ఫుడ్‌కి బదులుగా..** చాలా మంది ఎక్కువ ధర ఉన్న నట్స్‌తో ఎక్కువ లాభాలు అని చెబుతారు. కానీ, ఇది ఎంత మాత్రం నిజం కాదు. ఇండియాలో పల్లీలు ఎక్కువగా లభిస్తాయి. విదేశాల్లో దొరికే ఇతర నట్స్‌లానే ఇవి పోషకమైనవి. పల్లీల్లో లభించే పోషకాలను తప్పనిసరిగా తీసుకోవాలి.

**అలర్జీ వస్తుందా..** పల్లీలు తింటే అలర్జీ అనేది తక్కువగా ఉంటుంది. ఇది తీవ్రమైన అలర్జీలలో ఒకటిగా చెబుతారు. పల్లీల్లో అరాచిన్, కొనరాచిన్ అనే రెండు ప్రోటీన్స్ ఉంటాయి. ఇవి తినే వ్యక్తులకు కొన్ని సార్లు ప్రమాదంగా మారుతుంది.

అయితే, వీటిని తింటే అలర్జీలు రావడం కంటే.. తినేటప్పుడు మాత్రమే అలర్జీ ప్రతి చర్యలకు కారణమవుతాయి.

# శీతాకాలంలో అల్లమే మీ బెస్ట్ ఫ్రెండ్..



ప్రతి భారతీయ వంట గదిలో 'అల్లం' తప్పక ఉంటుంది. అల్లం ప్రధానమైన పదార్థం కాబట్టి తప్పకుండా ప్రతీ వంటింట్లో ఉంటుంది. సాధారణంగా అల్లం మంచి రుచిని అందించడమే కాకుండా.. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఇస్తుంది. అందుకే చాలా రకాల వంటలలో ఉపయోగిస్తారు. అల్లంను ఎక్కువగా టీలో ఉపయోగిస్తారు. అల్లం సాధారణంగా శీతాకాలపు ఆహారంగా భావించబడుతుంది. చలిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అల్లం సాయపడుతుంది. శీతాకాలంలో ఆహారంలో అల్లం చేర్చడానికి కారణాలు ఏంటో చూద్దాం.

కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం:

అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఆర్థరైటిక్ లక్షణాలను నిర్వహించడానికి ఇది ఉపయోగకరంగా ఉండవచ్చు. అల్లంను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి మరియు వాపు నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. నోటి ద్వారా తీసుకున్నా లేదా మీ చర్మానికి నేరుగా రాసుకున్నా.. మీ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

జలుబు మరియు ఫ్లూ:

శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తగ్గిన వెంటనే తుమ్ములు మరియు దగ్గు రావడం సాధారణం. జలుబు మరియు ఫ్లూ నివారణగా అల్లంను చాలా కాలంగా ఉపయోగిస్తున్నారు. వివిధ వంటకాలలో లేదా పానీయాలలో అల్లం రసం లేదా తురిమిన అల్లం కలపడం ద్వారా ప్రయోజనం ఉపశమనం పొందవచ్చు.

జీర్ణక్రియ:

సహజంగా లభించే జింజెరాల్ అనే పదార్థం అల్లంలో ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చాలా మంది అల్లంను ఉపయోగిస్తారు.

ముక్కు దిబ్బడ:

చలికాలంలో చాలా మంది వ్యక్తులకు దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ ఓ పెద్ద సమస్యగా ఉంటుంది. అర టేబుల్ స్పూన్ తేనెలో కొన్ని చుక్కల అల్లం రసం వేసి పడుకునే ముందు తాగితే మంచి ఉపశమనం ఉంటుంది. ఒక్క రోజులో మీరు మంచి అనుభూతి చెందుతారు.

కొలెస్ట్రాల్:

అల్లం రోజువారీ తీసుకోవడం ద్వారా మీ చెడు లేదా LDL కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించబడవచ్చు. అల్లం పచ్చడి, అల్లం రసం తీసుకున్నా ఫలితం ఉంటుంది.

# ఖాళీ కడుపుతో తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలు తినడం వల్ల ప్రయోజనాలు



ఉల్లిపాయల్లో సల్ఫర్ ఉంటుంది. ముఖ్యంగా ఉల్లిపాయలో సల్ఫర్ చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన్ని రోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ శరీరం దృఢంగా మారుతుంది. సీజనల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.

రక్తాన్ని శుద్ధి చేయడానికి రక్తాన్ని శుద్ధి చేయడానికి ఉల్లిపాయలు ఉపయోగపడతాయని మీకు తెలుసు. తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలు మరింత మేలు చేస్తాయి. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తేనెలో నానబెట్టిన ఉల్లిపాయను తినడం వల్ల రక్తంలోని టాక్సిన్స్ తొలగిపోయి రక్తప్రసరణ మెరుగుపడుతుంది.

అజీర్తిని నయం చేయడానికి ఉల్లిపాయ మరియు తేనె రెండింటిలో యాంటీ ఆక్సిడెంట్లు అధిక స్థాయిలో ఉంటాయి. ఇవి మన శరీరంలోని జీర్ణశక్తిని మెరుగుపరుస్తాయి మరియు జీవక్రియను పెంచుతాయి. ఇది అజీర్తిని నివారిస్తుంది.

డి-టాక్సింగ్ ఉల్లిపాయలు మరియు తేనె రెండూ విషాన్ని విచ్ఛిన్నం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మీరు తేనెలో నానబెట్టిన చిన్న ఉల్లిపాయలను ఉదయం ఖాళీ కడుపుతో రోజుకు రెండుసార్లు తింటే, అది శరీరంలోని టాక్సిన్స్ను తొలగిస్తుంది, రక్తంలోని ఇతర వ్యర్థాలను ఆవిరి చేస్తుంది మరియు రక్తం నుండి చెడు కొలెస్ట్రాల్ను తొలగిస్తుంది. నిద్ర లేమి

నిద్ర లేమి నిద్రలేమి సమస్యతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దీనికి అతి ముఖ్యమైన కారణాలు గాడ్జెట్‌ల అధిక వినియోగం, మారిన జీవనశైలి మరియు పోషకాహార లోపం. వీటన్నింటి వల్ల వచ్చే నిద్రలేమి సమస్యను తేనెలో నానబెట్టిన ఉల్లిపాయ పరిష్కరించగలదు.

రోగనిరోధక శక్తిని పెంచుతాయి ఉల్లిపాయ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ముఖ్యంగా, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ వల్ల కలిగే శ్వాస సమస్యలు, ఉబ్బసం, జలుబు మరియు ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలకు ఉల్లిపాయ ఒక అద్భుతమైన నివారణ. ఈ సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తేనెలో నానబెట్టిన చిన్న ఉల్లిపాయను తింటే రోగనిరోధక శక్తి పుంజుకుంటుంది.

ఛాతీ జలుబు వదిలించుకోవడానికి సాధారణంగా ఛాతీలో శ్లేష్మం పెరిగితే చిన్న ఉల్లిపాయను తిని వేడినీళ్లు తాగాలని చెబుతారు. మన పూర్వీకులు చిన్న ఉల్లిపాయను రసాన్ని తీసుకుని సమాన పరిమాణంలో తేనెతో కలుపి తిసుకునేవారు. ఇప్పుడు మనం కూడా దీనినే అనుసరిస్తాము. ఛాతీ జలుబుతో బాధపడేవారు నిద్రపోయే ముందు తేనెలో నానబెట్టిన చిన్న ఉల్లిపాయను తింటే, రెండు రోజుల్లో ఛాతీలో ఉండే కఫం నోటి ద్వారా లేదా మలం ద్వారా బయటకు వస్తుంది.

పొట్ట తగ్గిస్తుంది ఈ తేనెలో నానబెట్టిన చిన్న ఉల్లిపాయలను రోజూ ఉదయాన్నే తింటే శరీరంలోని చెడు కొవ్వులు కరిగి పొట్ట తగ్గుతుంది. ముఖ్యంగా పొట్ట, తుంటి చుట్టూ ఉండే కొవ్వును తగ్గిస్తుంది.

తేనె ఉల్లిపాయను ఎలా తయారు చేయాలి? శుభ్రమైన పాత్ర లేదా గాజు సీసా తీసుకోండి. బాగా ఒలిచిన చిన్న ఉల్లిపాయను వేసి రెండు ముక్కలుగా కట్ చేసి (అప్పుడే అది తేనెలో నానబెట్టి ఉంటుంది) మరియు దానిని కప్పి ఉంచడానికి తేనె పోయాలి. రెండు రోజులు పక్కన పెట్టండి మరియు ముట్టకుండా ఉంచండి. రెండు రోజుల తర్వాత ఉల్లిపాయలో తేనె బాగా కలిసిపోతుంది. ఇది మీరు ఉంచిన దానికంటే కొంచెం సన్నగా ఉంటుంది. ఎందుకంటే ఉల్లిలోని నీరు తేనెతో పాటు పీల్చుకుంటుంది. దీన్ని రోజూ ఉదయాన్నే తింటే చాలా లాభాలు వస్తాయి.



## విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్న సీఎం జగన్

### వైసీపీ నేత దాడి రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తమ పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలన్న తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక మార్పులు తీసుకువస్తున్నారని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. ఈ మేరకు స్థానిక గవరపాలెంలో గల జీవీఎంసీ చిన్న హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్స్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం దాడి రత్నాకర్ చేతులమీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ మంచి విద్యనందించాలనే సంకల్పంతో నాడు%--%నేడు కార్యక్రమం ద్వారా ఇప్పటికే పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేశరన్నారు. అలాగే విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యనందించాలనే సంకల్పంతో సీఎం జగన్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ట్యాబ్‌లను ఉచితంగా అందించే కార్యక్రమం చేపట్టారన్నారు. వీటిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని విద్యార్థులకు రత్నాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, హెచ్‌ఎంలు సూర్యనారాయణ, పి.నీరజ, స్కూల్ చైర్మన్ సూకరాజు, వైసీపీ నాయకులు పీఎస్‌కే నాయుడు, విల్లూరి ప్రసాద్, మద్దాల భీమేష్, మళ్ల రామచంద్ర, కోటిపల్లి శ్రీను, కర్రి వెంకట్రావు, కొణతాల పరదేశినాయుడు, రేబాక ఇంద్ర కుమార్, వేగి పవన్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నగర్ కాలని సమస్యలు పరిష్కారం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కొత్తూరు పంచాయితీ ఆర్టీసీ నగర్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ డిమాండ్ చేసింది.

మంగళవారం మండలం లోని ఆర్ టిసి కొలనిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, పట్టణ సహాయ కార్యదర్శి కోన. లక్ష్మణ, సిపిఐ నాయకులు వియ్యపు రాజు, విత్తనాల పోతురాజు బృందం పర్యటన చేసింది. కోలనీ లో ఉన్న సమస్యలు ను వారి దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు గా కాలనీ లో త్రాగడానికి మంచినీరు, డ్రైనేజీ లేక, వీధి లైట్లు లేవు అంటే పాలకలకు కొలని పై ఎంత సవత తల్లి ప్రేమ ఉందొ అర్థం అవుతుందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ , మంత్రి అమర్ నాధ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోని సమస్యలు పరిష్కారం చేయాలన్నారు.

పరిష్కారం చేయని పక్షంలో ప్రజా ప్రతినిధులు ఇళ్ల ముందు ఆందోళన చేస్తామని హెచ్చించారు ఈ కార్యక్రమం లో భవాని, బి. ప్రసాద్, డి. రామారావు, వెంకటరావు, ఎస్. డి. నజీర్, పి. ఎస్ ఉషన్, రమణ మూర్తి, పాల్గొన్నారు.

## ఆంధ్రా యూనివర్సిటీ నియంతృత్వ సర్క్యులర్ ఉపసంహరించాలని సిపిఎం డిమాండ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రా యూనివర్సిటీ లో పనిచేస్తున్న అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని వైస్ ఛాన్సలర్ విడుదల చేసిన నిరంకుశ సర్క్యులర్ ను సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణం ఈ అప్రజాస్వామిక సర్క్యులర్‌ను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే వైస్ ఛాన్సలర్ యొక్క నియంతృత్వ చర్యలను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మేధావులు, విద్యార్థులు వ్యతిరేకించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా యూనివర్సిటీలో వున్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది మాట్లాడితే ఎపి ఎంప్లాయీస్ సర్వీస్ రూల్స్ 1964 లోని క్లాస్ 17 ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఈ సర్వీస్ రూల్స్ యూనివర్సిటీలో పనిచేసే వారికి వర్తించకపోయినా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఈ బెదిరింపులకు పాల్పడుతున్నారు. విసిగా పదవి చెప్పటినప్పటి నుండి వైస్ ఛాన్సలర్ రాష్ట్ర ప్రభుత్వ ఏజెంటుగా వ్యవహరిస్తున్నారు. యూనివర్సిటిని వైసిపి కేంద్రంగా మార్చేశారు. అకాడమిక్ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారు. కోర్సులు రద్దుచేయడం, విద్యార్థులను భయపెట్టడం, గెస్ట్, కాంట్రాక్ట్ టీచింగ్ అసిస్టెంట్స్ తొలగింపు, నిబంధనలకు వ్యతిరేకంగా నియామకాలు జరపడం, ఫీజులు పెంచడం, భౌతికంగా క్లాసులు జరపకుండా ఆన్లైన్ క్లాసెస్‌తో విద్యార్థులకు నష్టం చేస్తున్నారు. వీటిని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ చర్యలకు పాల్పడుతున్నారు. ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు. ఈ చర్యలు ఆపకపోతే తీవ్ర ప్రతి ఘటన ఎదుర్కోవలసి వస్తుందనీ సిపిఎం హెచ్చరిస్తున్నది.

# చిలకపాలెం పాఠశాలలో ట్యాబ్లు పంపిణీ, క్యాలెండర్ ఆవిష్కరణ

### వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందన



**చిలకపాలెం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలకపాలెం నందు మంగళవారం నాడు జగనన్న విద్యా కానుక లో భాగముగా ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు టాబ్ లు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ప్రతినిధి డొంక వెంకటరమణ మాజీ ఎంపీటీసీ డొంక అప్పలరాజు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిలక గోవిందు మాజీ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిలక గాంధీ గ్రామ పెద్దలు ఎ వెంకునాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమూరు సుబ్రహ్మణ్యం ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో ముందు చూపుతో విద్యార్థినీ విద్యార్థుల విద్య కోసము ఖర్చు పెడుతున్నారు దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతపోటీ ప్రపంచముతో పోటీ పడుటకు గాను ఈ ట్యాబ్స్ ను ఇవ్వడము చాలా ఆనందదాయకము అని, ఇది చాలా శుభ పరిణామం అని మాట్లాడుట జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వీటన్నిటిని ఉపయోగించుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవలసినదిగా వక్తలు చెప్పుట జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థుల చిత్రాలతో క్యాలెండర్ తయారు చేయడం అభినందనీయం అని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలకపాలెంలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేయుచున్న కోలక చిన్నమ్మడు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్ లో ఐదు బహుమతులను గెలుచుకున్నందుకుగాను గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు అందరూ వ్యాయామ ఉపాధ్యాయురాలుని సన్మానించడం జరిగింది. ఇది చాలా ఆనందదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు ఆనందించితిరి. ప్రధానోపాధ్యాయులు వేమూరు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు దున్న సురేష్, ఉపాధ్యాయులు దున్న సురేష్ చావలి శ్రీనివాస్, సీపాన ముకుందరావు, బొంతు రుక్మిణి, కోలక చిన్నమ్మడు విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ ఎస్ఈజెడ్ ఫార్మా సిటీ లారెన్స్ యూనిట్ 3 లో జరిగిన ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం, మరియు కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉపాధి కల్పించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ ప్రభుత్వాన్ని, లారస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన ప్రమాదంలో ఖమ్మం కు చెందిన బి. రాంబాబు గుంటూరు కు చెందిన టి రాజేష్ బాబు విశాఖ జిల్లా కోటపాడు మండలానికి చెందిన ఆర్. రామకృష్ణ చోడవరం మండలం కి చెందిన ఎం. వెంకట్రావు నలుగురుకార్మికులు అక్కడకక్కడే మరణించారు. రంగారెడ్డి జిల్లాకి చెందిన వై. సతీష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని పరిస్థితి కూడా చాలా తీవ్రంగా ఉంది. ఈరోజు కేజీహెచ్ మార్చురీ వద్ద మృతుల కుటుంబ సభ్యులతో సిఐటియు నాయకులు ఆర్కే.ఎస్. వి.కుమార్ ,జి అప్పలరాజు, గనిశెట్టి సత్యనారాయణ, వివి శ్రీనివాస్ తదితరులు మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఫార్మాసిటీలో ప్రమాదాలు నిత్య కృత్యం అయ్యాయన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత యాజమాన్యం, ప్రభుత్వం హడావుడి చేసి ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ప్రమాదాల నివారణకు యాజమాన్యం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వలన ఇటువంటి ప్రమాదాలు నిరంతరం జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, కంపెనీ యాజమాన్యాలు భద్రత పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. సేఫ్టీ ఆడిట్ జరపటం లేదన్నారు. వెంటనే ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రమాదకర కంపెనీలను నిషేదించాలని, భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని, బాధిత కుటుంబాలకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిన్న సాయంత్రం ప్రమాదం జరిగితే ఇప్పటి వరకు ప్రభుత్వం, యాజమాన్యం తరపున కేజీహెచ్ కు ఎవరు రాకపోవడం విచారకరమన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు.

## న్యాయ పోరాటానికి పలు అడ్డంకులు : చిన్నారావు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఫార్మా సిటీ భూ నిర్వాసితుల సమస్యలపై నిరసన తెలియజేయాలని పోలీసు శాఖ అనుమతి కోరగా శాంతిభద్రతల విఘాతం కలుగుతుందని నిరసన, రిలే నిరాహారదీక్షలు చేయడానికి అనుమతి లేదని తెలియజేశారు ఈ విధానాన్ని ప్రజాస్వామ్యంలో నిరసన న్యాయ పోరాటం చేసే హక్కును అణిచవేత ధోరణి, ప్రజాస్వామ్యం కూని చేసినట్టే అని వైకాపా మండల మాజీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు అన్నారు. 75 శాతం నిర్వాసితులకు ఉద్యోగాలు ఫార్మా కంపెనీలు కల్పించాలని రామ్ కి సంస్థల్లో కాంటాక్ట్ కార్మికులను పర్మి నెంట్ చేయాలని రాంకీ సంస్థల్లో నడుస్తున్న కాంట్రాక్టర్ సంస్థలపై విచా రణ చేసి ఇఎస్ఐ పిఎఫ్ చట్టపరమైన అంశాలుపై చర్యలు తీసుకుని ఫార్మా కాలుష్యం వలన నష్టపోయిన కుటుం బాలకు కిడ్నీ కెన్సర్ ఊపిరితిత్తులు శర్మ వ్యాధులు వంటి వ్యాధిగ్రస్తులకు నష్టపరిహారం ఇవ్వాలని తాడి తాణాం ఈ బోనింగి లంకెలపాలెంగ్రామ ప్రజ లను రాంకిపొల్యూషన్ నుండి కాపాడా లని రాంకి ఫార్మా గ్రీన్ బెల్ట్ నుండి రైతుల భూములను మినహాయించాలని భూగర్భ జలాలు కలుషితం చేసే సంస్థలపై చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని, ఇండ్లు భూముల కోల్పోయిన రైతులకు ఇంటికో ఉద్యోగం లేదా 20 వేల రూపాయలు నెలసరి జీవనోపాధి కల్పించాలని ,మేజర్ సన్స్ కి పట్టాలి ఇవ్వాలని ఈ సమస్యలపై న్యాయపరమైన పోరాటానికి పోలీసు శాఖ అనుమతి తీసుకుని రానున్న 3వ తేదిన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పై సమస్యల మీద చర్చించి కార్యచరణ రూపొందించి సమస్యలపై పోరాటం చేస్తామని నిర్వాసిత గ్రామాల ప్రజలకు చిన్నారావు తెలియజేశారు.

## లారెన్స్ యూనిట్ 3 లో భారీ అగ్నిప్రమాదం

### నలుగురు మృతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. లారస్ యూనిట్-3 లో షార్ట్ షర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి.

ఈ ప్రమాదంలో అక్కడ పని చేస్తున్న వారిలో నలుగురు మృతి చెందారు. మరొకరి



పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న వెంటనే ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. షార్ట్ షర్క్యూట్‌కు గల కారణాలను అన్వేషిస్తున్నారు. అనకాపల్లి లోని వివిధ ఆస్పత్రుల నుంచి అంబులెన్స్‌లు ఫార్మాసిటీ యూనిట్ వద్దకు చేరుకుని బాధితులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో అక్కడే పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాంబాబు, రాజేష్, రామకృష్ణ, వెంకట్రావులు మృతి చెందారు. ఫార్మా లో భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, భద్రత పర్యవేక్షించవలసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరస్ వైఫల్యం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేకు ఇదేమి ఖర్మలో సమస్యలను తెలియజేసిన తెదేపా నాయకులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** తూర్పునియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనేజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు సూచన ల మేరకు 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్టానికి అనే కార్యక్రమాన్ని 12 వ వార్డు విజయవంతంగా ముందుకు పోతున్నా సందర్భంగా మంగళవారం వెలగపూడి రామకృష్ణ బాబు కార్యాలయం లో 2700 కుటుంబాల ప్రజా సమస్యలు తెలుసుకున్న సర్వే ఫరాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. తూర్పునియోజకవర్గం లో ముందంజలో ఉన్నందుకు 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ని వార్డు కమిటీ ని అభినందించారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ ఆర్గనేజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, ఏడువాక సన్యాసిరావు, వార్డు ప్రధాన కార్యదర్శి పోతినా భరత్, నియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు,11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు,12 వ వార్డు సీనియర్ నాయకులు, నాయకులు యువత,దువ్వి తాతారావు, వానపల్లి గణేష్,అంబటిపూడి తేజ, ఒమ్మి రాజు, నంబరు గోపి, కాయిత గోవింద్, తిమోది, గొలుసు రమణ,ధనల ఈశ్వర రావు, దువ్వి సంతోష్, పిట్టా దాలినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హతే ప్రామాణికం...



విజయనగరం: మధ్యవర్తిత్వం లేని.. ఎలాంటి సిఫార్సులు అవసరం లేని.. పారదర్శకమైన వ్యవస్థలో అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలో అర్హతున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక లబ్ధి చేకూరుతుందని ఉద్ఘాటించారు. ద్వైవార్షిక నిధుల విడుదల కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టుల గురించి వివరించారు.

సామాన్యుల అభివృద్ధే ప్రధాన ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి దేవుడి ఆశీస్సులు, ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. అర్హత ఉండి అనుకోకుండా పథకాలు కోల్పోయిన వారి సౌకర్యార్థం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పథకాలు వర్తింపజేయటం హర్షణీయమన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం వచ్చే జనవరి నుంచి పింఛను పెంపు చేస్తూ అవ్వాతాతలకు రూ.2,750 అందజేయనున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే ఏడు నియోజకవర్గాల పరిధిలో 2.74 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంత మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేని కొంతమంది లేనిపోని కారణాలతో ఫిర్యాదులు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని తప్పుబట్టారు.

**అర్హతల మేరకే లబ్ధిదారుల గుర్తింపు**

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారం, నిబంధనలను అనుసరించి అర్హతలు కలిగిన వారినే లబ్ధిదారులగా ఎంపిక చేశామని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ద్వైవార్షిక నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. జిల్లాలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 2.74 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన పథకాల వల్ల జిల్లాలో 99 శాతం మందికి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు.

**మూడో విడతలో సమస్యకు.. చిటికెలో పరిష్కారం లభించింది**

కార్యక్రమంలో భాగంగా అమ్మ ఒడి పథకం ద్వారా లబ్ధిపొందిన పెదతాడివాడకు చెందిన అమ్మ ఒడి లబ్ధిదారురాలు వెలమల నాగమణి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. అమ్మ ఒడి పథకంలో భాగంగా రెండు విడతలు లబ్ధిపొందానని, అనుకోకుండా మూడో విడతలో ఇబ్బంది వచ్చిందని.. స్థానిక సచివాలయంలో సంప్రదించగా సమస్యను చిటికెలో పరిష్కరించారని.. వాలంటీర్ ఇంటికి వచ్చి మూడో విడతకు ఎంపికయ్యారని చెప్పారని నాగమణి సంతోషంతో ముఖ్యమంత్రికి వివరించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామంలోనే సేవలందుతున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

అర్హత కలిగి సాంకేతిక, ఇతర కారణాలతో పథకాలు నిలిచిపోయిన వారికి ప్రత్యేక అవకాశం కల్పిస్తూ చేపట్టిన ద్వైవార్షిక నిధుల విడుదల కార్యక్రమం మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిధులను ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా మీట నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. అనంతరం స్థానిక వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి లబ్ధిపొందిన లబ్ధిదారులకు డిప్యూటీ స్పీకర్, జిల్లా పరిషత్ ఛైర్మన్, ఎంపీ, రాజాం ఎమ్మెల్యే, కలెక్టర్, జేసీ తదితరులు చేతుల మీదుగా మెగా చెక్కులను అందజేశారు.

విజయనగరం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

**లబ్ధిదారుల అభిప్రాయాలు**

మాది పేద కుటుంబం. నాన్న రెండు సంవత్సరాల పాటు అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమయ్యారు. అమ్మ ఆయన సేవలోనే ఉండిపోయింది. ఇలాంటి పరిస్థితిలో అమ్మ ఒడి పథకం వల్లే నేను చదువును కొనసాగించగలిగాను. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న మేమంతా చాలా అదృష్టవంతులం. చదువుతో పాటు మంచి ఆహారం, నాడు నేడుతో సౌకర్యాల కల్పన, తాగునీరు సదుపాయం అద్భుతంగా ఉన్నాయి. జగన్ మావయ్య దయ వల్లే నేను చదువును సంతోషంగా కొనసాగిస్తున్నాను. చాలాచాలా థాంక్స్.

**ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆకర్షితుడునై వచ్చాను**

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న నాడు - నేడు పనులు నచ్చి.. ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న ఎడ్యుకేషన్ పట్ల ఆకర్షితుడయ్యాను. అందుకే ప్రయివేటు స్కూల్ నుంచి ధర్మపురి హైస్కూల్ లో చేరాను. ఇక్కడ మంచి చదువుతో పాటు జగనన్న గోరుముద్ద ద్వారా మంచి ఆహారం కూడా అందజేస్తున్నారు. జగనన్న విద్యా కిట్ తీసుకున్నాను. అమ్మ ఒడి పథకంలో భాగంగా అమ్మ ఖాతాలో డబ్బులు పడ్డాయి. ముఖ్యమంత్రి గారు అందిస్తున్న ఈ పథకాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు చేరుకుంటాను. నా కలను నెరవేర్చుకుంటాను.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన జానకి రామరాజు, రమేష్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి వేల్పుల వీధి శ్రీ రామ్ దేవ్ జిమ్ లో మంగళవారం అనకాపల్లి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీనగరం ఉన్నత పాఠశాల సారధ్యంలో ఏర్పాటు చేసిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు, క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా, సహకరించి ప్రోత్సహిస్తోందన్నారు. యువత, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఉన్నత విద్యతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. జాతీయ వెయిట్ లిఫ్టర్, విశ్రాంత రైల్వే అధికారి కరిమత్తుల శ్రీనివాస్ ను సత్కరించారు. వ్యాయామ సంఘం అధ్యక్షులు ఉగ్గిన అప్పారావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏ శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కేఎం నాయుడు, కార్యదర్శి కిరణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ వి నరసింహం, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు పి. కామేష్, వీ ప్రభాకర్, ఎస్.గోవింద, జీ. దేవి, ఎస్.నాగేశ్వరరావు, కే.విజయ్, వైకాపా నాయకులు ఆడారి శ్రీనివాసరావు, పడాల అచ్యుత రావు, దొంక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో జోనల్ కమిషనర్ చక్రవర్తి పర్యటన



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): మంగళవారం జీవీఎంసీ 28వ వార్డు శ్రీ పల్లా దుర్గారావు మరియు జోనల్ కమిషనర్ చక్రవర్తి 1086/170 1086167 సచివాలయలలో రాంనగర్ పరిదిలో ఉన్న ఏరియాలను పరిశీలిస్తూ ఆ ఏరియాలో ఉన్న డ్రైన్లు సిసి రోడ్లు పరిశీలిస్తూ ప్రభుత్వ వారి యొక్క పనితీరు గురించి ప్రజలను కూడా అడుగుతూ వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఈఈ, ఏఈలు, సచివాలయ సిబ్బంది వాలంటరీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ మాక్ డ్రిల్ పరిశీలించిన జిల్లా కలెక్టర్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కోవిడ్ నాలుగవ దశ వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళ వారం జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన మాక్ డ్రిల్ ను పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కోవిడ్ చికిత్సకు ప్రత్యేక గదులు, అత్యవసర విభాగం, ఆక్సిజన్ సిలిండర్లు, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు , మందుల నిల్వను ప్రత్యేకంగా పరిశీలించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బెడ్ ల ఏర్పాటుపై ఆసుపత్రి సూపరిండెంట్ డా.బి.వాగ్దేవి ని అడిగితెలసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ ఒమెక్రాన్ కొత్త వేరియంట్ వైరస్ ప్రమాదం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు అన్ని జిల్లా ఆసుపత్రి, సి.హెచ్.సి, పి హెచ్ సి లలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆక్సిజన్ సరఫరాకు ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా అందించేందుకు సిబ్బందిని నియమించాలని సూచించారు. ఎంత మంది కోవిడ్ రోగులకు ఆక్సిజన్ ద్వారా చికిత్స అందిస్తున్నది, ఉన్న నిల్వలు, అవసరమైన ఆక్సిజన్ ను రప్పించే ఏర్పాట్లను పక్కగా నిర్వహించాలన్నారు. ఆక్సిజన్ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. వెయ్యి ఎల్.పి.టి సామర్థ్యం గల ఆక్సిజన్ యూనిట్ ను పరిశీలించారు. పల్స్ ఆక్సి మీటర్ ద్వారా స్వయంగా పల్స్ ను పరిశీలించుకున్నారు. అవసరమైన మందులను సెంట్రల్ డ్రగ్ కు పంపాలని అన్నారు. కోవిడ్ వేవ్ వచ్చినా ప్రిసైడింగ్ అధికారులను నియమించి నిరంతరం వైద్య సేవలపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో మాస్క్ వినియోగించాలని, సానిటైజర్ వాడకం, చేతులు శుభ్రంగా కడుక్కోడం, భౌతిక దూరం పాటించడం వంటి జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. లక్ష్మణ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వై .యస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో బాగంగా, అర్హులై వుండి పొరపాటున ఏకారణంగా చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి రాష్ట్ర వ్యాప్తంగా 2,79,065 మంది లబ్ధిదారులకు రూ.590.91 కోట్లను బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసారు.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం జిల్లా స్థాయిలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా వ్యాప్తంగా 16,064 మంది లబ్ధిదారులకు రూ. 31,04,85,250 మొత్తాన్నిమెగా చెక్కు రూపంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జగనన్న అమ్మఒడి పథకం కింద 1524 మందికి రూ.1,98,12,000/- లు , వై.ఎస్.ఆర్ కాపునేస్తం పథకం కింద 709 మందికి రూ.1,06,35,000/- లు, వై.ఎస్.ఆర్ వాహన మిత్ర పథకం కింద 832 మందికి 83,20,000/- లు, వై.ఎస్.ఆర్ చేయూత పథకం కింద 1543 మందికి రూ 2,89,31,250/-లు, ఈబి.సి నేస్తం పదకం కింద 27 మందికి రూ4,05,000/-లు, జగనన్న చేదోడు పథకం కింద 43 మందికి రూ.4,30,000/-లు, వై.ఎస్.ఆర్ మత్యకార బరోసా పథకం కింద 485 మందికి రూ 48,50,000/- లు, జగనన్న వసతి దీవెన పథకం కింద 742 మందికి రూ.67,02,000/-లు, జగనన్న విద్యాదీవెన పథకం కింద 10,159 మందికి రూ.23,04,00,000/- లు నగదు లబ్దిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బి.సి కమిషన్ మెంబర్ పక్కి దివాకర్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జి అధికారి పూర్ణిమ దేవి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి , బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసాద రావు, డిప్యూటి డైరెక్టర్ శ్రీదేవి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.




## పరవాడ ఫార్మా పరిశ్రమపై సమగ్ర విచారణ చేపట్టాలి

### మృతికి కోటి రూపాయలు, ఒక్కరి ఉద్యోగం యివ్వాలి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పరవాడ ఫార్మా పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పరిశ్రమల శాఖ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ కొరవడిందని, అందు వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ మండిపడ్డారు. లారస్ ఫార్మాలో ప్రమాదంలో నలుగురు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల శాఖ మంత్రి సొంత జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో తరచూ ప్రమా దాలు సంభవిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టి బాధిత కుటుంబాలకు కోటిరూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, కంపెనీలో ఒక్కరికి ఉద్యోగం యివ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలోనాయకులు నాయుడు. మల్లికార్జున రావు, బోయిన. గోవింద్,మత్తుర్తి. సూరిబాబు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అక్కరమాని వెంకటరావు జన్మదిన వేడుకలు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు అక్క రమా ని వెంకట్రావు జన్మదిన వేడుకలు ను నాయకులు, కార్యకర్తలు ఇసుకతోట లో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు వివిధ సంఘ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 12 వార్డ్ కార్పొరేటర్ అక్క రమాని రోహిణి రామన్, 12 వ వార్డు వైసిపి అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'హాకీ క్రీడను, క్రీడాకారులను సంరక్షించాలి'



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): హాకీ క్రీడను, క్రీడాకారులను సంరక్షించాలని ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రవిశంకర్ అన్నారు. మంగళవారం బీచ్ రోడ్డు, వైఎంసీఏలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉద్యోగాల నియామకాలలో హాకీ క్రీడాకారులకు ప్రాధాన్యతను ఇచ్చి, ఉద్యోగాలు ఎంపికలో హాకీ కోటగా గుర్తించి నియామకాలు జరగాలన్నారు. కానీ హాకీ క్రీడాకారుల కోట సముచిత స్థానం ఇవ్వకపోవడం పట్ల ఈ క్రీడాకారులు నిరుత్సాహంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో శాప్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారుల అసోసియేషన్ కి ఎన్నికలు జరగనున్నాయని, సభ్యులంతా పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని రవిశంకర్ కోరారు. ప్రధాన కార్యదర్శి ఎస్.నోయల్ ట్రెజర్, కోశాధికారి పి.పాండురంగనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీటర్ దాస్ పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488